www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 15 మే 2025
సంపుటి :06 సంచిక : 344 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## సరస్వతి నది పుష్కరాలు- 2025 పోస్టర్ విడుదల చేసిన మంత్రి సురేఖ

**హైదరాబాద్ వెలుతురు మే 14:**
తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుండి 26- వరకు జరగనున్న సరస్వతి నది పుష్కరాలు కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా పర్యవరణ పరిరక్షణ ఆవశక్యతని 2 లో..

## సిఎంను కలిసిన సందీప్ సుల్తానియా



**హైదరాబాద్, మే14(వెలుతురు):**
ఫైనాన్స్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సందీప్ సుల్తానియా మర్యాదపూర్వకంగా కలిసారు. వివిధ హోదాల్లో పనిచేసిన సందీప్ అపార అనుభం గడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్న సందర్భంగా ఆయన ఫైనాన్స్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ ఆయనకు అభినందనలు తెలిపారు.



## సమాచార కమిషనర్ల ప్రమాణం

- అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మే14( వెలుతురు):**
కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్రమాణస్వీకారం చేసారు. వీరిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మగారితో మర్యాదపూర్వకంగా భేటీ అయిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లు
- ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి అమలుపై గవర్నర్‌కు వివరించిన మంత్రి



**హైదరాబాద్ వెలుతురు మే 14:**
రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారితో రెవెన్యూ,హౌసింగ్. సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు బుధవారం నాడు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్‌రెడ్డి గారు కూడా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలు, మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకం 2 లో..

## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

- ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని
- 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు





**న్యూఢిల్లీ, మే14 (వెలుతురు):**
న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి 2 లో..



# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

- గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం
- తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కండి
- జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేసిన రేవంత్

**హైదరాబాద్,మే14( వెలుతురు):**
గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన



వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ 2 లో..

## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల సమావేశం

- 'ఆపరేషన్ సిందూర్' పై సమగ్ర నివేదిక అందజేత



**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాధిపతులు భేటీ అయ్యారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను సైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి సమర్పించారు. ఉగ్రవాదానికి 2 లో..

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

- రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?
- మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర్ఖపు చర్య
- నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి.?
- బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు
- మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?
- 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

2 లో..



**హైదరాబాద్, మే14 ( వెలుతురు):**
మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై



## వరంగల్‌లో అందాల అతివల సందడి

- సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు
- వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన

2 లో..

**వరంగల్,మే14( వెలుతురు):**
మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం

## భారత జవాన్ల వీరోచిత పోరాటానికి సెల్యూట్

- రాష్ట్రవ్యాప్తంగా తిరంగా యాత్రలు ఈనెల 17 నుంచి 23 వరకు...
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



2 లో..

## రాష్ట్రంలో 20 శాతం మేర పశుసంపత్తి వృద్ధి లక్ష్యం

- ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో వ్యాక్సిన్ కీలక పాత్ర
- వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- బయోలంపివాక్సిన్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

**అమరావతి, మే14 ( వెలుతురు):**
భారత్ బయోటెక్ అనుబంధ సంస్థ బయోవెట్ రూపొందించిన లంపీ స్కిన్ డిసీజ్ వ్యాక్సిన్ బయోలంపివాక్సిన్?ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ఆవిష్కరించారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ- జీఎఫ్ఎస్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైవ్‌స్టాక్ టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో ఈ టీకాను ఆవిష్కరించారు. ఈ వ్యాక్సిన్ పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వ్యాధిలేని పశుపోషణను ప్రోత్సహించడం ద్వారా రైతులకు, పశుసంపత్తి యజమానులకు మేలు చేస్తుందని బయోవెట్ ప్రతినిధులు సీఎంకు వివరించారు. ప్రపంచంలోనే 2 లో..



## పండుగ వాతావరణంలో మహానాడు నిర్వహించాలి

- మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- తెదేపా మహానాడుకు ఏర్పాట్లు
- మే 27 నుంచి కడపలో నిర్వహణ
- మే 29న బహిరంగ సభ
- ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చ

**అమరావతి, మే14 ( వెలుతురు):**
మంగళగిరి తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.. మహానాడును మే 27 నుంచి 28 వరకు కడపలో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ 2 లో..



## వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు

- కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కష్టం
- లాభసాటి వ్యవసాయం కోసం ప్రభుత్వం కృషి
- భారతీయ కిసాన్ మోర్చా సదస్సులో పురంధేశ్వరి



2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మగారితో మర్యాదపూర్వకంగా భేటీ అయిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

గురించి గవర్నర్ గారికి మంత్రిగారు సవివరంగా వివరించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఈ ఏడాది ప్రతినియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. గవర్నర్ గారి ఆలోచన, ముఖ్యమంత్రిగారి సూచనల మేరకు గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్లను మంజూరు చేస్తున్నామని అలాగే ఐటిడిఎ పరిధిలో చెంచు కుటుంబాలకు పదివేల ఇండ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. మొదటిదశలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతాక్రమంలో ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. గవర్నర్ గారు దత్తత తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుకుంట గ్రామం, గోగులపూడి, ఆదిలాబాద్ జిల్లా ఖుర్కి, మంగ్లీ , నాగర్ కర్నూల్ జిల్లా అప్పాపూర్ , బౌరాపూర్ గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా నెలకొన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న లక్ష్యంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని గత నెల 17వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేశామని, ఈనెల 5వ తేదీ నుంచి 28 మండలాల్లో అమలు చేస్తున్నామని వివరించారు.ఎలాంటి రుసుము లేకుండానే ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గవర్నర్ గారిని కలిసిన వారిలో ఐడిసి ఛైర్మన్ మువ్వ విజయబాబు, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల సమావేశం

వ్యతిరేకంగా త్రివిధ దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, కట్టుదిట్టమైన చర్యలను ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు."రక్షణ దళాల అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, సైన్యాధ్యక్షుడు జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళాల అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావికా దళాల అధిపతి అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారతదేశం యొక్క ప్రతిస్పందనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని రాష్ట్రపతి భవన్ తన ట్వీట్‌లో పేర్కొంది.

## వరంగల్‌లో అందాల అతివల సందడి

పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## రాష్ట్రంలో 20 శాతం మేర పశుసంపత్తి వృద్ధి లక్ష్యం

తొలి, అత్యంత సురక్షితమైన మార్కర్ వ్యాక్సిన్‌గా ఇది గుర్తింపు పొందిందని బయోవెట్ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. లంపీ స్కిన్ వ్యాధి నిర్ధారణ, నియంత్రణకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి బయోలపివాక్సిన్ ఆమోదం పొందినట్లు చెప్పారు. మన దేశంలో తయారై ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పశుపోషణ రంగ అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పశుసంపత్తి వృద్ధి లక్ష్యం 20 శాతం మేర ఉందని ఈ వ్యాక్సిన్ ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టీకా ప్రతి ఏడాది ఒక్కసారి మూడు నెలల పైబడి ఉన్న పశువులకు ఇవ్వాల్సి ఉంటుంది. బయోవెట్ సంస్థ బెంగళూరులోని తమ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 500 మిలియన్ డోసుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. ఈ వ్యాక్సిన్ గ్రామాల్లో పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంలో, డైరీ రంగ అభివృద్ధి, గ్రామీణ జీవనోపాధిని పరిరక్షించడంలో గణనీయంగా సహాయపడుతుందని సంస్థ ప్రతినిధులు అధికారులకు తెలిపారు. మరోవైపు పశువుల్లో కాప్రిపాక్స్‌వైరస్ కారణంగా లంపీ స్కిన్ వ్యాధి సంభవిస్తుందని నిపుణులు పేర్కొన్నారు. ఇది గోట్‌పాక్స్, షీప్‌పాక్స్ కుటుంబానికి చెందిన వైరస్ అని తెలిపారు. ఇది సోకిన పశువులు జ్వరం బారినపడడమే కాకుండా వాటి చర్మంపై గడ్డలు ఏర్పడుతాయని చెప్పారు. వాటిపై రక్తాన్ని పీల్చే దోమలు, పురుగులు వాలి కుట్టినప్పుడు తీవ్ర రక్తస్రావం అవుతుందన్నారు. ఫలితంగా కొన్ని రోజుల్లోనే అవి బరువు కోల్పోవడంతోపాటు పాల దిగుబడి తగ్గిపోతుందని వెల్లడించారు. దీంతో పాటు శ్వాస, లాలాజల స్రావాలు కూడా మరింత ఎక్కువై పశువుల మరణానికి దారితీస్తుందని తెలియజేశారు.

## సరస్వతి నది పుష్కరాలు- 2025 పోస్టర్ విడుదల చేసిన మంత్రి సురేఖ

సూచిస్తూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ, నదులను పరిరక్షించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్లు (SUP) నిషేదించడం, బట్టలు ఉతకడం, వ్యర్థాలను సరిగ్గా నిర్వహణ నీటి కాలుష్యం నుండి చర్మ వ్యాధులను నివారించడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచడం అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల వాహన కాలుష్యం మరియు రద్దీ తగ్గుతుందని తెలిపారు. మనం సమిష్టి బాధ్యత తీసుకొని మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పుష్కరాల పవిత్రతను కాపాడుకోవడానికి చేతులు కలపాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమిలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.

## భారత జవాన్ల వీరోచిత పోరాటానికి సెల్యూట్

**హైదరాబాద్ వెలుతురు మే 14:**

ఆపరేషన్ సిందూర్ విజయవంతం సందర్భంగా భారత సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత జవాన్ల వీరోచిత పోరాటానికి సెల్యూట్ చేస్తూ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నేతృత్వంలో చేపట్టిన తిరంగా యాత్ర ప్రోగ్రాం సన్నాక సమావేశం బుధవారం రోజున జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్.ప్రకాష్ రెడ్డి, మాధవి, సీనియర్ నాయకుడు గౌతమ్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు.. అందులోని విశేషాలు ఏంటంటే... గత కొన్ని రోజులుగా దేశం మొత్తం అప్రమత్తంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో దేశం మొత్తం ఉద్వేగ వాతావరణంలో ఉండగా, మోదీ గారు ప్రజలకు భరోసా కల్పించారు. ఉగ్రవాదుల దాడులకు తగిన బదులు ఇస్తామని స్పష్టం చేశారు. జనజీవనం సాధారణంగా కొనసాగించేందుకు ఆయన నాయకత్వం కీలకమైంది. పాకిస్థాన్ ఉగ్రదాడుల నేపథ్యంలో మోదీ గారు రాత్రిపగలు సమీక్షలు నిర్వహించి, ఆర్మీకి, అధికారులకు స్పష్టమైన మార్గదర్శనం అందించారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం విశ్వగురు స్థాయికి ఎదిగింది. ప్రపంచానికి ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందని సాక్ష్యంగా చూపారు. ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారు. 26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి చెందుతుంది. పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతో అల్లకల్లోలం సృష్టించాలనుకుంది. అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించింది. చివరికి పాకిస్థాన్ అమెరికా ద్వారా శరణు వేడేలా భారత ప్రధానమంత్రి గారితో బ్రతిమిలాడుకునే స్థాయికి దిగజారింది. భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న క్షిపణి వ్యవస్థ, ఆయుధాలతో పాకిస్థాన్ కు నిద్రలేని కాలరాత్రులు గడిపేలా చేశారు. రానున్న కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు, దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత ప్రధాని ధీటుగా బదులిచ్చారు. సింధూ నదీ జలాల ఒప్పందాన్ని తిరస్కరించి పాకిస్థాన్‌ను నీటి కొరతకు గురి చేసే దిశగా భారత ప్రధాని చర్యలు చేపట్టారు. ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని, సామాన్య పౌరులకు హాని కలగకుండా ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నిర్వహించడం గొప్ప విషయం. ఆపరేషన్ సందూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తున్నాం. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించడం జరిగింది. తెలంగాణలో సిటిజన్స్ ఫోరం ఫర్ నేషనల్ సెక్యూరిటీ సంస్థతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మే 17 సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి తిరంగా యాత్ర ప్రారంభమవుతుంది. మే 18, 19, 20 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో, మే 21, 22, 23 తేదీల్లో అన్ని మున్సిపాలిటీలు మరియు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తిరంగా యాత్రలు నిర్వహించబడతాయి. సిటిజన్స్ ఫోరం ఫర్ నేషనల్ సెక్యూరిటీ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు బిజెపి పూర్తిస్థాయి మద్దతు తెలుపుతూ పాల్గొంటుంది. ఈ కార్యక్రమాలకు బీజేపీ పూర్తిస్థాయి మద్దతు తెలిపి, స్వయంగా పాల్గొంటుంది. తెలంగాణ ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, మోదీ గారి నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి , మాధవి గారు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సోలంకి శ్రీనివాస్ అమర్ నాథ్ సారంగుల పాల్గొన్నారు...

# పండుగ వాతావరణంలో మహానాడు నిర్వహించాలి

బ్యూరో సమావేశానికి ముందు ఆయన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశమయ్యారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ఏటా మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నాం. పార్టీ కష్టకాలంలో ఉన్నా. అధికారంలో ఉన్న మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు వసతి, రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి" అని నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహానాడులో.. మొదటి రోజు తెదేపా విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలు చేయనున్నారు. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, సవిత, పి. నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య. రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, ఆర్. మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్‌పై అంతర్జాతీయ మద్దతు కూడగడుతున్న భారత్!

### ఆస్ట్రియా, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రులతో జైశంకర్ సంభాషణ



**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**

పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత్ తన దౌత్యపరమైన కార్యాచరణను ముమ్మరం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా, పాకిస్థాన్‌పై ద్వైపాక్షికంగా ఒత్తిడి పెంచేందుకు, అంతర్జాతీయ సమాజానికి వాస్తవాలను వివరించేందుకు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించేది లేదని భారత్ స్పష్టం చేస్తోంది.కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ 'ఆపరేషన్ సిందూర్' గురించి ఆస్ట్రియా విదేశాంగ శాఖ మంత్రి బీట్ మెయిన్ల్-రైసింగర్‌తో ఫోన్‌లో సంభాషించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై తీసుకున్న చర్యల గురించి వివరిస్తూ, ఉగ్రవాదం విషయంలో భారత్ ఎంతమాత్రం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాద కార్యకలాపాలు, అణ్వస్త్రపరమైన బెదిరింపులకు వ్యతిరేకంగా పోరాడాలనే అంశంపై ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు జైశంకర్ సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంపై కూడా వారు చర్చించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదే క్రమంలో, మంగళవారం నాడు ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తో కూడా జైశంకర్ ఫోన్లో మాట్లాడారు. ఉగ్రవాదం విషయంలో భారత వైఖరిని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌పై సైనిక చర్య తీసుకోవడానికి గల కారణాలను వివరిస్తూ, ఉగ్రవాద నిర్మూలనలో తమకు మద్దతు కొనసాగించాలని కోరారు.'ఆపరేషన్ సిందూర్' అనంతరం పాకిస్థాన్ విషయంలో భారత్ చేపట్టిన దౌత్యపరమైన చర్యల గురించి చైనా, అమెరికా, జపాన్, జర్మనీ, యూకే, రష్యా వంటి కీలక దేశాలతో సహా సుమారు 70 దేశాల దౌత్యాధికారులకు భారత విదేశాంగ శాఖ ప్రత్యేకంగా వివరించింది. ఉగ్రవాద నిర్మూలనకు భారత్ తీసుకుంటున్న చొరవ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాల గురించి వారికి సమగ్రంగా తెలియజేసింది. ఈ సమావేశాల ద్వారా, పాకిస్థాన్ ఉగ్రవాదానికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకువెళ్లి, ఆ దేశంపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా భారత్ అడుగులు వేస్తోంది.

## వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు

**విజయవాడ,మే14( వెలుతురు):**

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి చెప్పారు. కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కష్టం అని అన్నారు. ఒకే పంటను వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పరిస్థితుల మధ్య పండించడమే దీనికి కారణం అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్.. ప్రధాని మోదీ హయాంలో ఐదో స్థానానికి చేరిందని పురందేశ్వరి అన్నారు. భవిష్యత్తులో జపాన్‌ను అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని అభిప్రాయపడ్డారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర పదాధికారులు, నీటిసంఘాల అధ్యక్షుల సదస్సులో ఆమె మాట్లాడారు. దేశంలో ఇప్పటికీ నూటికి 58 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. 70 శాతం మంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉన్నారని పేర్కొన్నారు. పర్యావరణ మార్పులు రైతులపై ప్రభావం చూపుతున్నాయని.. వర్షపాతం చూసుకుని అధిక దిగుబడినిచ్చే విత్తనాలు ఎంచుకోవడం ఉత్తమమని వివరించారు. విత్తనాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం జీన్ బ్యాంకును ప్రారంభించింది. 100 వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేకదృష్టి సారించి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రూ.3 లక్షల రుణ పరిమితిని రూ.5 లక్షలకు పెంచాం. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను 2006లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేదని పురందేశ్వరి ప్రశ్నించారు.

# నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

- 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు






**కాళేశ్వరం, మే14 ( వెలుతురు):**
జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్టం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్‌ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక RTC బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.



**వేములవాడ టెంపుల్ ఘటనపై తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సురేఖ ఆరా!**

**ఎండోమెంట్ కమిషనర్, వేములవాడ ఆలయ ఈవోలను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి సురేఖ.**

**రాజన్న ఆలయ విస్తీర్ణం విషయంలో అపోహలు నెలకొన్నవని మంత్రికి తెలిపిన ఆలయ సిబ్బంది.**

**భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు అందజేసేందుకు ఆలయ విస్తీర్ణం పెంచాలనే చర్యలు తీసుకున్నట్టు వివరణ.**

**ప్రధాన ఆలయ విస్తీర్ణం, భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శన సౌకర్యం కు సంబంధించిన పనులు చేపడుతున్నట్టు స్పష్టీకరణ.**

**అయితే, స్థానికంగా అన్నివర్గాల ప్రజలతో చర్చించి ముందుకు వెళ్ళాలని... ఎక్కడా ఎటువంటి అనుమానాలు, ఇబ్బందులకు తావు ఇవ్వకుండా ముందుకు వెళ్ళాలని అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి.**

హైదరాబాద్ వెలుతురు మే 14:

## గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ నిరసన

**హైదరాబాద్,మే14( వెలుతురు):**
కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ గాంధీ భవన్ లోని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చాంబర్ ఎదుట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు బుధవారం నిరసన చేపట్టారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో మహిళా నాయకులు ఆందోళనకు దిగారు. పార్టీకి అండగా నిలిచిన మహిళా నేతలకు గౌరవం లేకుండా, పదవులు, ప్రభుత్వం, కార్పొరేషన్ లలో ఉన్నతస్థానాలు పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ బంధువులకే కేటాయిస్తున్నారంటూ ఆరోపించారు. పలు సంవత్సరాలుగా కుటు-ంబ బాధ్యతలను పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేస్తున్న తమకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూటి ప్రశ్న



**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**
ఇండియన్ ఆర్మీలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ (లీగల్) బ్రాంచీ పోస్టుల్లో మహిళా అధికారులు తక్కువగా ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆ పోస్టులకు స్త్రీ-పురుష నిష్పత్తి వర్తించదని నిబంధన ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దీనిని ఎందుకు అనుసరించడం లేదని అడిగింది. రఫేల్ లాంటి అత్యాధునిక యుద్ధ విమానాలనే అమ్మాయిలు నడుపుతున్నప్పుడు, మరి వారికి లీగల్ పోస్టులను ఎందుకు ఇవ్వడం లేదని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది.భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో అష్నూర్ కౌర్, ఆస్థ త్యాగి అనే ఇద్దరు మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీనితో వాళ్లిద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నా, మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మొత్తం 6 పోస్టులు మాత్రమే ఉన్నాయని, అందులో మహిళలకు 3 పోస్టులు మాత్రమే కేటాయించామని, అందుకే మెరిట్ ఉన్నప్పటికీ తమను ఎంపిక చేయలేదని ఉన్నతాధికారులు చెప్పారని వారిద్దరూ అన్నారు.వీరి పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్? మన్మోహన్?లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "భారత వాయుసేనలో మహిళలు రఫేల్ యుద్ధ విమానాలను నడిపేందుకు అనుమతి ఉన్నప్పుడు, ఇండియన్? ఆర్మీలోని లీగల్ బ్రాంచీల్లో పురుషుల కంటే మహిళలను ఎక్కువ సంఖ్యలో విధుల్లోకి తీసుకోవడంలో కష్టం ఏముంది? స్త్రీ-పురుష భేదంతో సంబంధం లేకుండా అవి తటస్థ పోస్టులను కేంద్రం చెబుతోంది. అలాంటప్పుడు మెరిట్ సాధించిన మహిళలకు ఎందుకు పోస్టులను కేటాయించడం లేదు? స్త్రీ-పురుష సమానత్వం అంటే మహిళలకు, పురుషులకు సమాన అవకాశాలు కల్పించడం కాదు. అబ్బాయిలైనా, అమ్మాయిలైనా అర్హత ఉంటే అవకాశం ఇవ్వడమే" అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. అనంతరం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తులను బ్యాంకులకు అందించండి

- టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్

**హైదరాబాద్, మే14 ( వెలుతురు):**
రాజీవ్ యువవికాసం పథకం ఆన్‌లైన్ దరఖాస్తుల్ని 15వ తేదీలోగా పరిశీలించి, సంబంధిత బ్యాంకులకు పంపాలని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సంబంధిత మండల కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ల అధికారులు, జీహెచ్ఎంసీ, ఎల్‌డీఎం, అధికారులతో కలెక్టరేట్ ఆఫీస్? నుంచి ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్? మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న సంబంధిత డాక్యుమెంట్లను నేటికీ సమర్పించని వారు తమ వార్డు కార్యాలయాల్లో సత్వరమే సమర్పించాలని ఆయన సూచించారు. ఈ పథకానికి ఇప్పటివరకూ 1,28,763 దరఖాస్తులు అందాయని అనుదీప్? తెలిపారు. ఇందులో 1,11,536 దరఖాస్తుల మండల స్థాయి పరిశీలన పూర్తయిందని వివరించారు. ఇప్పటికి 40,994 దరఖాస్తుల వివరాలను ఆయా బ్యాంకులకు పరిశీలన నిమిత్తం పంపామని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ యూడీ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి, ఎల్‌డీఎం సుబ్రహ్మణ్యం, డీబీసీడీవో ఆశన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆర్డీఓ రామకృష్ణ, మండలాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. రాజీవ్? యువవికాసం పథకంలో భాగంగా బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చినటువంటి ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించింది.

## లోకసభ సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ చైర్మన్‌గా బాలశౌరి

**న్యూఢిల్లీ,మే14( వెలుతురు):**
జనసేన ఎంపీకి లోకసభలో కీలక పోస్టు దక్కింది.. లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా జనసేన పార్టీకి చెందిన మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎంపికయ్యారు.. అయితే, బాలశౌరికి ఈ పోస్టు కొత్త కాదు.. గత ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలు లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా ఆయన పనిచేశారు.. చైర్మన్ తో పాటు- 15 సభ్యులతో కమిటీ- ఏర్పాటు- చేసింది ప్రభుత్వం.. ఈ కమిటీలో కార్తీ చిదంబరం, మాజీ మంత్రి ఏ.రాజా, బెంగాల్ నుంచి మొహిత్రి మొవ్వా, ఎన్‌కే ప్రేమచంద్, తెలంగాణ నుంచి బీజేపీ తరఫున రఘునందన రావు తదితరులు ఉన్నారు.. మరోవైపు.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో లోకసభలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపీ బాలశౌరి కూడా ఉన్నారు. ఇప్పుడు ఆయనకు లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ- చైర్మన్‌గా మరోసారి బాధ్యతలు అప్పగించారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ఇక, లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ- చైర్మన్‌గా మరోసారి తనకు అవకాశం కల్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, జనసేన అధ్యక్షులు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఎంపీ బాలశౌరి.. ఈ మేరకు ఎక్స్ లో ఓ పోస్ట్ పెట్టారు..

## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి రెవెన్యూ సదస్సులు

### రెవెన్యూ,హౌసింగ్. సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు మే 14:**
రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2వ తేదీ నుంచి భూభారతి చట్టంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు రెవెన్యూ,హౌసింగ్. సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో పేరుకుపోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో గత నెల 14వ తేదీన భూభారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతులమీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని , అదేనెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 5వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా మండలాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే నెల 2వ తేదీ నుంచి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించినట్లు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులకు నిర్దేశిత గడువు పెట్టుకొని భూ భారతి చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ప్రయోగాత్మకంగా నిర్వహించిన నాలుగు మండలాల్లో ఇప్పటికే కొన్నింటిని పరిష్కరించడం జరిగిందని, ఈనెల 30 తేదీ నాటికి దాదాపు 60 శాతం భూసమస్యలను పరిష్కరిస్తామని భూభారతి చట్టానికి లోబడి పరిష్కరించవలసిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతూ , పరిష్కరించలేనివాటికి ఎందుకు పరిష్కరించలేకపోతున్నామనే విషయాన్ని లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు తెలియజేస్తామని తెలిపారు. ఎప్పటికీ పరిష్కారం కానివి ఉంటే అసలు పరిష్కార యోగ్యం లేనివి అక్రమమైనవి ఉంటే అవి పరిష్కారం కావు అని చెప్పడం జరుగుతుంది. భూ సమస్యలకు పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలి అనేది భూ భారతి చట్టం లక్ష్యం. క్షేత్ర స్థాయిలో అధికారులు సత్వరం స్పందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు రెండవ దశలో 28 మండలాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో కూడా ఈనెల చివరినాటికి వీలైనంతవరకూ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సాదాబైనామాలకు సంబంధించిన అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని, కోర్టులో స్టే వెకేట్ అయిన వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అయితే ఆన్ లైన్ లో ఉన్న దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి గత ఏడాదిన్నర కాలంగా రెవెన్యూ విభాగంలో చేపట్టిన సంస్కరణలు, తీసుకున్న నిర్ణయాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. భూభారతి చట్టాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని ఈ చట్టం వల్ల తమ సమస్యలు పరిష్కారమవుతున్నాయన్న సంతోషం వారిలో కనిపిస్తుందన్నారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన మొత్తం రెవెన్యూ సేవలు ప్రజలకు దూరమయ్యాయని అన్నారు. మొత్తం వ్యవస్థను ప్రజలకు చేరువు చేసి వారికి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

## సరస్వతీ పుష్కరాలు - సర్వం సిద్ధం!

- స్పష్టమైన ఆదేశాలు ఇచిన మంత్రి సురేఖ.
- ఇప్పటికే పలుమార్లు అధికారులతో రివ్యూలు, వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్ వెలుతురు మే 14:**
భారతీయ సనాతన హైందవ సాంప్రదాయాలలో పుష్కర స్నానం ఒక అచంచలమైన గొప్ప భక్తి విశ్వాసం ఉన్నది. ప్రాణకోటి మనగడకు ఆధారమైన జలాన్ని ఆరాధించడం ఓ మోక్ష ప్రదాయమని శాస్త్రపరమైన నమ్మకం. అందుకే జీవరాశు లన్నింటికీ జలం యొక్క ప్రాముఖ్యత తెలపడానికి ప్రతి సంవత్సరం ఒక్కొక్క నదికి పుష్కరం వస్తుంది. భారతదేశంలోని 12 నదుల్లోనూ గురుడు మేశం నుండి మీన రాశి వరకు పన్నెండు రాశులలో ఒక్కొక్క రాశి లోకి ప్రవేశించినప్పుడు ఆయా నదులకు పుష్కరాలు వస్తాయి. గురుడు మిధున రాశిలోకి ప్రవేశించినప్పుడు సరస్వతీ నదికి పుష్కరాలు ప్రారంభమవుతాయి. రెండు జీవనదులు కలిసిన చోట సరస్వతి నది ఉద్భవించునని కాళేశ్వర ఖండములో స్పష్టం చేయబడింది. 15.05.2025 రోజున కాళేశ్వరంలో సరస్వతి నదీ పుష్కరాలు ప్రారంభం అవుతాయి. తేదీ 15.05.2025 నుండి 26.05.2025 వరకు సరస్వతీ నది పుష్కరాలు నిర్వహించబడును. ఇందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. ఇందుకోసం స్థానిక నాయకత్వం, అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పలుమార్లు సరస్వతీ పుష్కరాలు విజయవంతం చేసేందుకు రివ్యూ సమావేశాలు నిర్వహించారు. జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదుర్కొకోకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్ ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు.

### సరస్వతి నది పుష్కర యాత్ర ఫలం

మాతృవంశం వారికి పిండ ప్రదానం చేయడం సరస్వతి పుష్కరయాత్ర ఫలంగా చెబుతారు. అందుకే దాన్ని మాతృగయ అని కూడా అంటారు. సరస్వతి నది అతి పురాతనమైనది. హిమాలయాల్లో పుట్టిన ఈ నది ప్రశస్తి ఋగ్వేదంలోనూ, భాగవతాధి పురాణాల్లోనూ, రామాయణ, మహాభారతంలోనూ కనిపిస్తుంది. బ్రహ్మ శిరస్సు నుండి ఉద్భవించినదిగా చెప్పుకునే ఈ సరస్వతి నది కొంతదూరం ప్రవహించి ఎడారి ప్రాంతమైన రాజస్థాన్ లో అదృష్యమవుతుంది. గంగా, యమునా నదులతో అంతరవాహినిగా ప్రయాగ వద్ద కలిసి ప్రవహించడం వలన ప్రయాగను త్రివేణి సంగమం అని అంటారు. అలాగే గోదావరి, ప్రాణహిత నదులలో కలిసి అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్నందున కాళేశ్వరం కూడా త్రివేణి సంగమంగా ప్రఖ్యాతి చెందినది. అందువలన కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పవిత్ర సరస్వతీ పుష్కరస్థానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోవునని శాస్త్రములు చెబుచున్నవి. మానవులు తెలిసి తెలియక పుట్టినప్పటి నుండి చేసిన పాపములు పుష్కర స్నానంతో తొలగిపోవునని విశ్వాసం కలదు. ఈ నమ్మకంతోనే ఒక్కొక్క సంవత్సరం ఒక్కోనదికి వచ్చే పుష్కరాలకు వెళ్లి పుష్కర స్నానం చేస్తే ఎంతో పుణ్యం వస్తుందని హైందవ సాంప్రదాయం. భారతీయ సనాతన సాంప్రదాయాలలో పుష్కర స్నానం ఒక గొప్ప భక్తి భావం, కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కర స్నానం చేసిన పిదప శ్రీ మహా సరస్వతి అమ్మవారిని దర్శించుట వలన చాలా పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహించు చున్నందున కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో తేదీ 15.05.2025 నుండి 26.05.2025 వరకు "12" రోజులు సరస్వతి నది పుష్కరాలు నిర్వహించబడుచున్నవి. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి దినము సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయుట, పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్ల దర్శనం చేసుకుంటారు. సరస్వతి నది పుష్కరాల సందర్భంగా వచ్చు భక్తులకు కొరకు నూతన ఘాట్ నిర్మాణం, స్నానాల కొరకు షవర్లు ఏర్పాటు, టెంట్లు, చలువ పందిర్లు, లైటింగ్, ఓహెచ్ఆర్ వాటర్ ట్యాంకులు నిర్మించి త్రాగు నీటి ఏర్పాటు, అదనపు కౌంటర్లు నిర్మాణం, సిమెంట్ రోడ్ల నిర్మాణం, పిండ ప్రధాన మండపం, కేశఖండన మండపం నిర్మాణం, శాశ్వత మారుగుదొడ్లు, స్నానం గదుల నిర్మాణం, పుష్కర ఘాట్ పైన సరస్వతి అమ్మవారి రాతి విగ్రహం ఏర్పాటు, మేన్ ఘాట్ వద్ద స్వాగత తోరణం నిర్మాణం, హారతి ప్లాట్ ఫారం నిర్మాణం, గోదావరి నదిలో నీటివరకు తాత్కాలిక రోడ్డు ఏర్పాటు ఏర్పాట్లు చేయుటకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది. దేవాలయము వద్ద ప్రత్యేక హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాల కొరకు ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాగే త్రివేణి సంగమం వద్ద పుష్కరాలు జరిగే పన్నెండు రోజులు సరస్వతి ఘాట్ పైన ప్రత్యేక హారతి కార్యక్రమం నిర్వహిచడం జరుగుతుంది. పుష్కర పనులు అన్నీ ప్రారంభమై చురుగ్గా జరుగుచున్నాయి. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాగం మొత్తం పుష్కర ఏర్పాట్ల పనులలో నిమగ్నమై ఉన్నారు. పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికి అన్ని పనులు పూర్తి చేయాలనే ధృడ సంకల్పంతో స్థానిక జిల్లా భూపాలపల్లి రాహుల్ శర్మ, జిల్లా ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్ ఇతర అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

# సంపాదకీయం..

## కాల్పుల విరమణతో మోడీ ఇమేజ్ పెరిగిందా..తగ్గిందా!

పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోడీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది.

ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడుగా ఇమేజ్‌ని సొంతం చేసుకున్న మోడీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది వికృత చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ని భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోడీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ రాజీగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోడీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోడీ స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోడీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిందనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోడీ డ్యామేజీ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'కాల్పుల విరమణ'పై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి తెచ్చుకోవాలని ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోడీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోడీ దాటవేశారు. 'ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల'పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోడీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్తేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్ట్ రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. 'ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల'పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోడీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పనిలోపనిగా సైనికుల్లో ధైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారత్‌ను, ప్రజలను రక్షించుకోవడానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్టే కనిపిస్తోంది. జవాన్లతో మోడీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'పహల్గాం మహిళల సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్తున్న ఆ పెద్ద నిర్ణయం' అంటూ నెటిజన్లు మోడీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్ధానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోడీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోడీ ప్రసంగాల కు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, 'కాల్పుల విరమణ' నిర్ణయంపై నెటిజన్లు మోడీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో 'మాదే విజయమ'ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించటం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబురాలు చేసుకొన్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో మోడీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి పెరుగుతుండటం, ఇంతలోనే 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని పక్కనబెట్టి సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపులకు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజీ కంట్రోల్ చేసుకోకుంటే పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోని వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్-పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోడీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడింది. మొత్తంగా 'కాల్పుల విరమణ' ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోడీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజులలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

## భారత నూతన ప్రధాన న్యాయమూర్తి

# జస్టిస్ బీఆర్ గవాయ్



**న్యూ ఢిల్లీ, మే14 ( వెలుతురు) :** భారత సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) పదవిని అలంకరించారు. భారత ప్రధాన న్యాయమూర్తి అయిన ఆరవ మరాఠీ వ్యక్తి జస్టిస్ భూషణ్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ పి.బి. గజేంద్ర గడ్కర్, జస్టిస్ వై.వి. చంద్రచూడ్, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్, జస్టిస్ డి.వై. చంద్రచూడ్ సీజేఐలుగా పనిచేశారు. అంతేకాదు, నాగ్‌పూర్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి పదవిని చేపట్టిన మూడో వ్యక్తి జస్టిస్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఎం. హిదయతుల్లా ఈ పదవి చేపట్టారు. నేపథ్యంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రయాణం, ఆయన నేపథ్యం, కీలక తీర్పులను ఒకసారి చూద్దాం..

మహారాష్ట్రలోని అమరావతి నగరంలో భూషణ్ రామకృష్ణ గవాయ్ 1960 నవంబర్ 24న జన్మించారు. ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకుడైన రామకృష్ణ సూర్యభాన్(ఆర్ఎస్) గవాయ్ కుమారుడు. ఆర్ఎస్ గవాయ్ అమరావతి నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాజ్యసభ ఎంపీగా కూడా పనిచేశారు. కేరళ, బిహార్ గవర్నర్‌గా పనిచేశారు. ఆయన దీక్షభూమి స్మారక కమిటీ అధ్యక్షుడు కూడా. అమరావతిలో భూషణ్ గవాయ్ ప్రాథమిక విద్యను అభ్యసించారు. ముంబయిలో న్యాయవిద్యను చదివారు. 1985 మార్చి 16న బార్ కౌన్సిల్ సభ్యుడయ్యారు. 1987 వరకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి, మాజీ అడ్వకేట్ జనరల్‌తో కలిసి పనిచేశారు. గవాయ్ 1987లో బాంబే హైకోర్టులో స్వతంత్ర న్యాయవాద వృత్తిని ప్రారంభించి 1990 వరకు స్వతంత్రంగా ప్రాక్టీస్ చేశారు. తరువాత నాగ్‌పూర్‌కు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో ఆయన న్యాయవాద వృత్తిని కొనసాగించారు.

నాగ్‌పూర్, అమరావతి మున్సిపల్ కార్పొరేషన్లకు, అలాగే అమరావతి విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేశారు . 1992 ఆగస్టు నుంచి 1993 జులై వరకు, బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో గవాయ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవులను నిర్వహించారు. హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌కు 2000 జనవరి 17న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయన నియమితులయ్యారు. 2003 నవంబర్ 14న హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత, 2005 నవంబర్ 12న బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు గవాయ్. అక్కడ ఆయన అనేక కీలక తీర్పులు ఇచ్చారు. హైకోర్టు న్యాయమూర్తిగా 14 సంవత్సరాలు పనిచేసిన తర్వాత, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు గవాయ్. భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధమవుతున్న జస్టిస్ గవాయ్ ఆరు నెలల పాటు ఆ పదవిలో ఉంటారు. 2025 నవంబర్ 23న పదవీ విరమణ చేస్తారు.

### జస్టిస్ గవాయ్ కీలక తీర్పులు

సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు.

నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు.

జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.

'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు.

కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశించింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

### రాహుల్ గాంధీ కేసు

రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది.

### తీస్తా సెతల్వాద్, మనీష్ సిసోడియాలకు బెయిల్

జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు.

### ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కార కేసు

భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.

# ఆంధ్రప్రదేశ్ గ్రూప్1 పేపర్లను ప్రైవేటు టీచర్లతో దిద్దించారా?

**అమరావతి, మే14 ( వెలుతురు) :** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్- 1 పరీక్షల జవాబు పత్రాల వాల్యుయేషన్ కేసుకు సంబంధించి పోలీసులు కోర్టుకు వెల్లడించిన అంశాలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్సిటీ ప్రొఫెసర్లతో దిద్దించాల్సిన గ్రూప్-1 పేపర్లను.. నిబంధనలు పక్కనపెట్టి, ప్రైవేటు టీచర్లతో మొక్కుబడిగా దిద్దించినట్టు తమ విచారణలో తేలిందని పోలీసులు చెబు తున్నారు. ఏపీపీఎస్సీ సమక్షంలో వర్సిటీల్లోని కళాశాలల్లో మూల్యాంకనం చేయాల్సిన పేపర్లను అసలు సంబంధం లేని ఓ థర్డ్ పార్టీతో దిద్దించారని కోర్టుకు నివేదించారు. అయితే, నిబంధనల మేరకే మూల్యాంకనం చేయించామని ఈ కేసులో ఏ- గా ఉన్న ఐపీఎస్ అధికారి, అప్పట్లో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా ఉన్న సీతారామాంజనేయులు న్యాయాధికారి వద్ద హాజరు పరిచిన సమయంలో చెప్పారు. ఈ కేసులో ఏ2గా ఉన్న మధుసూదన్.. సీతారామాంజనేయులు ఒత్తిడి చేయడం వల్లే ఈ మూల్యాంకనం కాంట్రాక్టు తీసుకున్నానని చెప్పినట్లు పోలీసులు న్యాయాధికారికి ఇచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు. .

### అసలేం జరిగింది?

ఆంధ్రప్రదేశ్‌లో 2018 డిసెంబర్ 31న 169 గ్రూప్-1 పోస్టుల భర్తీకి అప్పటి టీడీపీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది. అదే ఏడాది మే 26న గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించారు, నవంబర్ 1న ఫలితాలు విడుదలయ్యాయి. 9,679 మంది అర్హత సాధించగా 6,807 మంది 2020 డిసెంబరు 14 నుంచి 20 వరకు జరిగిన మెయిన్స్ పరీక్షలు రాశారు. అప్పట్లో కోవిడ్ ఉధృతంగా ఉండటంతో సంప్రదాయ విధానంలో కాకుండా డిజిటల్ విధానంలో మూల్యాంకనం చేసి ఫలితాలు విడుదల చేస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు 2021 ఏప్రిల్ 28న ఏపీపీఎస్సీ ఫలితాలను విడుదల చేసింది.

అయితే డిజిటల్ మూల్యాంకనం గురించి నోటిఫికేషన్‌లో పేర్కొనలేదని కొందరు అభ్యర్థులు వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు, ఫలితాల వెల్లడిపై స్టే విధించి, సంప్రదాయ విధానంలోనే మూల్యాంకనం చేయాలని ఆదేశాలిచ్చింది.

### అక్కడే వివాదం మొదలైంది..

ఆ సమయంలో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా పి. సీతారామాంజనేయులు (పీఎస్ఆర్) ఉన్నారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో నిబంధనల మేరకు మాన్యువల్‌గా మూల్యాంకనం చేసే సంస్థను టెండర్ ద్వారా ఎంపిక చేయాలి. 'పీఎస్ఆర్ అందుకు విరుద్ధంగా కొటేషన్ ఆధారంగా హైదరాబాద్‌కు చెందిన క్యామ్‌సైన్ సంస్థకు వర్క్ ఆర్డర్ జారీ చేశారు. గతంలో జర్నలిస్టుగా పనిచేసిన పమిడికాల్వ మధుసూదన్‌కు చెందిన క్యామ్‌సైన్ సంస్థకు కనీసం చిన్నపాటి పరీక్షలైనా వాల్యుయేషన్ చేసిన అనుభవం లేదు. కేవలం ఈవెంట్లు,ఫంక్షన్లు ఆర్గనైజ్ చేసే సంస్థకు ఏకంగా గ్రూప్-1 జవాబు పత్రాల వాల్యుయేషన్ అప్పగించారు. ఆ సంస్థ కూడా నిబంధనలు పాటించలేదని మా విచారణలో తేలింది' అని పోలీసులు చెబుతున్నారు.



### నిబంధనలు పాటించలేదా?

వర్క్ ఆర్డర్ ప్రకారం జవాబు పత్రాల వాల్యుయేషన్ చేసే వారిని ఏపీపీఎస్సీ ఎంపిక చేసి, ఆ జాబితాను క్యామ్‌సైన్ సంస్థకి అందించాలి. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో అనుభవం ఉన్న ప్రొఫెసర్లను ఎంపిక చేసి వారితోనే వాల్యుయేషన్ చేయించాలి. 'ఇక్కడ మాత్రం మూల్యాంకనం కోసం మధుసూదన్ వివిధ స్కూళ్లలో పనిచేసే ప్రైవేటు టీచర్లను, కనీస విద్యార్హత లేని చిన్నపాటి ఉద్యోగాలు చేసే మొత్తం 66 మందిని నియమించుకున్నారు. నిబంధనల మేరకు వాల్యుయేషన్‌ను ఏపీపీఎస్సీ నిర్దేశిరచిన విద్యాసంస్థల్లోనే నిర్వహించాలి. కానీ, క్యామ్‌సైన్ సంస్థ మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్‌లో ఈ వాల్యుయేషన్ చేపట్టింది. అసలు మాన్యువల్‌గా మూల్యాంకనం చేయకుండా తామిచ్చిన మార్కులను ఓఎంఆర్ షీట్లపై నమోదు చేసి, సంతకం చేస్తే చాలని క్యామ్‌సైన్ ప్రతినిధులు వారికి చెప్పారు' అని పోలీసులు కోర్టుకి అందించిన నివేదికలో పేర్కొన్నారు. అదేవిధంగా హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరిపిన క్యాంపులో సీసీ కెమెరాలు కూడా లేవని తేలినట్టు పోలీసులు కోర్టుకు తెలిపారు. మొత్తంగా మాన్యువల్ మూల్యాంకనానికి సంబంధించిన ఏ ప్రక్రియనూ పాటించలేదని పేర్కొన్నారు.

### కేసు ఎప్పుడు పెట్టారంటే..

ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేసిన తెలుగుదేశం.. అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ చేపట్టింది. ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి అందిన నివేదిక మేరకు సీతారామాంజనేయులు, మధుసూదన్‌పై కేసు నమోదు చేసి విచారణ జరపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ డీజీపీకి ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలోనే పి.సీతారామాంజనేయులుపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో గత నెలాఖరులో కేసు నమోదైంది. మోసం, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, సాక్ష్యాల తారుమారు, నేరపూరిత కుట్ర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, విచారణాధికారిగా నందిగామ ఏసీపీ ఏడీజీ తిలక్‌కి బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక బృందాలతో విచారణ చేపట్టిన తిలక్... హైదరాబాద్‌లో ఉన్న ఏ?2 పమిడి కాల్వ మధుసూదన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. ఇప్పటికే ముంబయి నటి జత్వానీ కేసులో రిమాండ్‌లో ఉన్న సీతారామాంజనేయులును ఈ కేసులో పీటీ వారెంట్ కింద విజయవాడలోని ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో గత గురువారం హాజరుపరచగా, ఏపీపీ వాదనల తర్వాత న్యాయాధికారి మే 22 వరకు రిమాండ్ విధించారు.

### 'నాకు తెలియకుండానే అన్నీ చేశారు'

'2021 నవంబర్ 26 వరకు నేను ఏపీపీఎస్సీ చైర్మన్‌గానే ఉన్నాను. నేను ఉన్నప్పుడే మెయిన్స్ పరీక్షలు జరిగాయి. నేను చైర్మన్‌గా ఉండగానే నాకు సంబంధం లేకుండా అన్నీ చేసేవాళ్లు. ఆ తర్వాత కార్యదర్శిగా పీఎస్ఆర్‌ను నియమించారు. దీంతో అంతా ఆయన ఇష్టారాజ్యమైంది' అని గతంలో ఏపీపీఎస్సీ చైర్మన్‌గా పనిచేసిన ఉదయభాస్కర్ అంటున్నారు. గ్రూప్ పరీక్షలు రాసిన అభ్యర్థుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నపై మాట్లాడుతూ.. 'ప్రస్తుతం ఆ విషయం కోర్టులో ఉంది. ఇప్పటికే అపాయింట్‌మెంట్‌లు అయిపోయాయి. మొదట ప్రభుత్వం, సర్వీస్ కమిషన్ అండర్ టేకింగ్ తీసుకుని, అపాయింట్‌మెంట్‌లకు అనుమతిచ్చింది కోర్టు. ఆ తర్వాత విచారణలో నియామకాల్ని రద్దు చేసింది సింగిల్ జడ్జి బెంచీ. దీంతో, తీర్పును డివిజన్ బెంచీలో అప్పీల్ చేసింది ఏపీపీఎస్సీ. విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది ' అని వివరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పేద ప్రజలకు స్థానం కల్పించాలని, బిజెపి డిమాండ్

- బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో చౌటుప్పల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 14 :**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలను ఇచ్చి, ఆ ఇచ్చినటువంటి హామీలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన కింద చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులలో వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఒక్కొక్క వార్డుల్లో సుమారుగా 200 దరఖాస్తులు ప్రజలు ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్నారు ఇప్పుడు ప్రజలు పెట్టిన దరఖాస్తులను స్వీకరించకుండా కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన వాళ్ళను లబ్ధిదారులుగా ప్రకటించినట్లుగా మాకు తెలిసినది చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం ఇచ్చి నిజమైన లబ్ధిదారులని ఎంపిక చేసి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించవలసిందిగా చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ డిమాండ్ చేస్తా ఉంది. లేనిపక్షంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకుని మలేష్ యాదవ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, అమృతం దశరథ, ఉడుగు శ్రీశైలం గౌడ్, కంచర్ల వెంకట్ రెడ్డి, వరగంటి భాను ప్రకాష్, వంగాల రమాకాంత్, వనం హరికృష్ణ, పస్తం వెంకటేశం, అప్పం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల వంశరాజ్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 14**
మండల కేంద్రంలోని రైల్వే గేట్ కాటమయ్య గుడి దగ్గర ఉదయం 10 గంటలకు బుధవారం వంశరాజ్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. రామన్నపేట మండల నూతన సంఘం అధ్యక్షుడు ఒంటెద్దు రమేష్ రామన్నపేట, ఉపాధ్యక్షుడు చిందం భిక్షం, తుమ్మలగూడెం, ప్రధాన కార్యదర్శి శ్యామల కృష్ణ కొమ్మాయిగూడెం , జాయింట్ సెక్రెటరీ శ్యామల బాలకృష్ణ బోగారం , కోశాధికారి శ్యామల నాగరాజు రామన్నపేట , ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిందం మంగయ్య లక్ష్మాపురం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్యామల బాల మల్లేష్ తుమ్మలగూడెం , క్రమశిక్షణ కమిటీ సభ్యులు శ్యామల గణేష్ తుమ్మలగూడెం , ఒంటెద్దు ఆనంద్ రామన్నపేట ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘానికి ముందుకు తీసుకెళ్లి తన వంతు అహర్నిశలు కృషి చేస్తానని,మరియు సంఘం అభివృద్ధి కోసం తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశరాజ్ సభ్యులు శ్యామల బుచ్చయ్య, శ్యామల శంకరయ్య,శ్యామల సత్తయ్య,ఒంటెద్దు బక్కయ్య,చిందం సత్తయ్య,శ్యామల నరసింహ,బండారు దుర్గయ్య,ఒంటెద్దు మారయ్య,శ్యామల మహేష్,ఒంటెద్దు శ్రీశైలం,ఒంటెద్దు బాలకృష్ణ,శ్యామల నాగమూర్తి,బండారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 14**
మండలం వెల్లంకి గ్రామంలో గ్రామదేవతల కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని గ్రామ ప్రజలందరూ భక్తి భావం పెంపొందించుకోవాలని, గ్రామ దేవతల దీవెనలు వెల్లంకి గ్రామం పై ఉండి గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు మంచిగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, భగవంతుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్, రెడ్డి నాయకులు ఎడ్ల కృష్ణారెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి, వరికుప్పల బాబురావు, పర్ని మాధవరెడ్డి, ఎడ్ల శ్రీధర్ రెడ్డి, పాశం సతీష్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## రామన్నపేట బిజెపి నూతన మండల కమిటీని ప్రకటించిన మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ రమే 14**
మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి నూతన ఉత్తేజం తీసుకువస్తామని, అలాగే మునుముందు జరగబోయే స్థానిక ఎలక్షన్లలో, ప్రతి గ్రామంలో గెలుపే లక్ష్యంగా పోరాడుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంభంపాటి శివరంజన్, వనం సద్గుణ, బట్టే రమేష్, గజ్జల రాము, జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, గన్నెబోయిన మధు, బందెల సంజీవ, బాత్క నరేష్, రేపాక లింగస్వామి, గురుకు జ్యోతి తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ మండల శాఖ మున్సిపల్ శాఖ కమిటీల సమావేశం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 14 :**
పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల శాఖల మున్సిపాలిటీ గ్రామ శాఖల కమిటీల వివరాలు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాపోలు నరసింహ కి అందజేయడం జరిగింది ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా బడుగు లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ సమక్షంలో జరిగినది ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు రాపోలు నరసింహ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల నిర్వహణలో భాగంగా చౌటప్పల మండల తెలుగుదేశం పార్టీ కేంద్రంలో బుధవారం రోజు కమిటీల వివరాలు మాకు అందజేసినారు తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఉద్భవించినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక మహా వృక్షం లాంటిది అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను తయారు చేసే పార్టీగా గుర్తింపు పొందినది తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటి ప్రతి కార్యకర్తకు గౌరవభావం మిగతా పార్టీలు వాళ్లు ఇస్తుంటారు తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో 21 సంవత్సరాలు అవుతుంది పార్టీ ప్రభుత్వంలో లేకుండా అయినా తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తలు బలంగా ఉన్నారు కష్టపడి పనిచేస్తే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇస్తుంది ఈ కార్యక్రమంలో భువనగిరి ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల పరిశీలికలు ఆకుల శంకరయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్, ఎడ్ల రామ్ రెడ్డి, కార్య నిర్వాహ కార్యదర్శి తడక కోటేష్, మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు బోసి నరసింహ, గోశిక పాండు, తూర్పునూరు శ్రీనివాస్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిరివేరు రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవింద చారి, మండల రైతు విభాగ అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్, గ్రామ శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, నూనె వెంకటేష్, భువనగిరి కుమార్, గుర్రం యాదగిరి, బుర్ర అయోధ్య, గుర్రం నరసింహ, తీగుళ్ల ఐలయ్య, కందగట్ల హరికృష్ణ, ఆకుల శంకరయ్య, గుర్రం కృష్ణయ్య, మంద ప్రభాకర్ రెడ్డి, అంతటి కృష్ణయ్య, భూతం యాదయ్య, కొయ్యడ స్వామి, ఎస్ లింగోటం నరసింహ, మునుగోడు మండలం నుండి బొడ్డుపల్లి సత్తయ్య, వీరమల్ల అశోక్, సైదులు, గట్టుప్పల్ మండలం నుండి ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జెండావిష్కరణ

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 14**
సబ్ డివిజన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహా బైక్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్యామ్ మనోహర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ రమేష్ మేడి ముఖ్య అతిథులుగా





పాల్గొని రాష్ట్ర అధ్యక్షులు ఆవిష్కరణ,రాష్ట్ర సెక్రటరీ జనరల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చింతపల్లి సూర్యనారాయణ అధ్యక్షతన జేపీ గార్డెన్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత దేశ కార్మిక ఉద్యమానికి, ప్రత్యేకించి నిమ్నజాతి ఉద్యోగుల సముచిత జ్ఞాన ప్రభావితానికి డా?బి.ఆర్. అంబేద్కర్ ఇలా అన్నారు. ప్రతి మానవుడు ఒక మహోత్తరమైన ఆశయం కోసం జీవిస్తూ తన మేధాశక్తి అంతా అందరికి వినియోగించాలి. తన ఆశయం సిద్ధించేంత వరకు శ్రద్ధాశక్తులతో, పట్టుదలతో పనిచేయాలి. అలాంటి కార్యదీక్ష పట్టుదలతోనే ఈనాడు మానవుడు ఎన్నో విజయాలను,సాదించగలుగుతున్నాడు. మానవునికి సత్ప్రవర్తన చాలా ముఖ్యం గుణవంతుడు,కానివాడెంతటి విద్యావంతుడైనా నిష్ప్రయోజనమే సౌశీల్యతలేని విద్య నిరుపయోగమే. కార్మిక రంగంలో నిమ్న జాతీయులకు ప్రత్యేక సమస్యలున్నవి. అందుచేత వారు ప్రత్యేక సంఘంగా ఏర్పడి తీరాలి. తమ ప్రత్యేక సమస్యలను, సంఘం ద్వారా పరిష్కరించుకుంటూ సాధారణ సమస్యలను సహచర సంఘంతో కలిసి పని పరిష్కరించుకోవచ్చు. సాంఘీక పరిణామం జరగందే రాజకీయ పరిణామం జరగదు.

నిమ్న జాతీయులు నేదు ఎదుర్కొంటున్న సాంఘిక, రాజకీయ, కార్మిక సమస్యల దృష్ట్యా వారు బహుముఖ పోరాటం సాధించాల్సి వుంది. మన విజయం మన సంఘటిత శక్తి పైనే ఆధారపడి వున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే. చంద్రయ్య,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కే.రవీందర్,కంపెనీ అధ్యక్షులు పి.ఆనంద్ బాబు, కంపెనీ ప్రధాన కార్యదర్శిజి.బీచుపల్లి,వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ, అడిషనల్ సెక్రెటరీ సోమ్లా నాయక్ ,యాదాద్రి భువనగిరి జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఆర్. సుధీర్ కుమార్,ఎస్ఏఓ కే హరీష్ కుమార్, డిఈ చౌటుప్పల్ డి ఎస్ .మల్లికార్జున్ గౌడ్,డిఈ భువనగిరి ఎస్.వెంకటేశ్వర్లు, రీజినల్ ప్రెసిడెంట్ ఎమ్.ఆర్. రవిందర్,రీజినల్ సెక్రెటరీ బొట్ల రాజేశ్వర్,డివిజన్ సెక్రెటరీ ముత్యాల బిక్షపతి,డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి జంగయ్య, వంగాల మల్లేశం, శ్రీనివాస్, దుర్గయ్య,కే నరసింహ, యం.లింగం,కే. కృష్ణవేణి,డి అశోక్ ,చుక్క భాస్కర్,కే. సైదులు,డి అశోక్ కుమార్,బి కిరణ్,ఈ శ్రీనివాస్, డి.బాబు,ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న వనపర్తిలో "జనభేరి" బహిరంగ సభ

- బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో పోస్టర్ ఆవిష్కరణ
- ప్రజా సమస్యల పరిష్కారం... హక్కుల సాధనే మా లక్ష్యం
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్





**హైదరాబాద్ వెలుతురు మే 14:**
వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో "జనభేరి" పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. ఈమేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టినా కూడా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనేక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి సలహాదారు బడేసాబ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్,వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, దేవర శివ,అంజన్న యాదవ్, ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్, రేనట్ల మల్లేష్, ముత్యాల వినోద్ సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్, నరసింహ యాదవ్, మట్టపల్లి అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా జంగిలి సత్యనారాయణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 14**
నాకు ఊహ తెలిసిన నాటి నుంచి బిజెపి పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నాను ఉత్తటూరు గ్రామంలో బిజెపి కార్యకర్తగా పనిచేస్తూ మారుమూల గ్రామం నుంచి, మొదటిసారిగా 2020 సంవత్సరంలో బిజెపి మండల ఓబీసీ ఉపాధ్యక్షుడిగా 2021 నుండి 23 వరకు బిజెపి మండల అధ్యక్షులుగా శివకృష్ణ కాలంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా 2023 నుంచి20 25 వరకు (పల్లపు దుర్గయ్య మండలాధ్యక్షుడు) కాలంలో రెండవసారి ప్రస్తుతం బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన రెండవసారి మండల ప్రధాన కార్యదర్శిగా మారుమూల గ్రామమైన ఉత్తటూరు గ్రామం నుంచి నన్ను నియమించినందుకు జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్యకి స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య కి జిల్లాకార్యదర్శి తాటి పాముల శివకృష్ణకి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డికి నాపై నమ్మకం ఉంచిన ప్రతి బిజెపి పార్టీ కార్యకర్తకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, నాకు పార్టీలో ఇంత గొప్ప అవకాశం ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా పని చేస్తానని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## రామన్నపేట టు చౌటుప్పల్ బస్సు యధావిధిగా నడుస్తాయి.

- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి గణేష్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 14**
నిన్న రామన్నపేట టు చౌటుప్పల్ బస్సు గురించి డిప్యూటీ ఆర్ఎం కి ఉత్తరం రాసాము. మనం పంపించిన లెటర్ చదివి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఈ లెటర్ ను దానికి జతపరిచి బస్సు పాత టైమింగ్స్ ప్రకారం నడిచే విధంగా, చర్యలు తీసుకున్నారు. ఈరోజు నుంచి బస్సు యధావిధిగా నడిపిస్తామని, ఉదయం నాతోని ఫోన్లో డిప్యూటీ ఆర్ ఎం చెప్పడం జరిగింది. వారు అన్నమాట ప్రకారంగా బస్సు ఈరోజు పాత టైమింగ్స్ ప్రకారం నడిచింది. మేము ఇచ్చిన లెటర్ కి స్పందించినందుకు డిప్యూటీ ఆర్ఎం కి, స్పందించిన ఆర్ఎంకి నా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## నేడు దర్శకేంద్రుడు దాసరి నారాయణరావు అవార్డుల ప్రదానోత్సవం



**హైదరాబాద్ వెలుతురు మే 14:**
ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్దసంస్థ, తన రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని, బహుముఖ ప్రజ్ఞాశాలి, కళా ప్రియులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ దర్శకుడు, దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు గౌరవ పురస్కార ప్రదానోత్సవ వేడుకలను నిర్వహిస్తోంది. గురువారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో కార్యక్రమం ప్రారంభం అవుతుందని కార్యక్రమ నిర్వాహకులు ప్రజ్ఞాశాలి నాదమునుల రామారావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళా రంగంలో అసాధారణ కృషి చేసిన వ్యక్తులకు ఈ అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్య అతిథిగా, ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త మరియు జ్యోతిష్కులు దైవజ్ఞ శర్మ ప్రత్యేక అతిథిగా, ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారు. అభినందన నాయకత్వంలో కరుణ, కృష్ణల సహకారంతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని వివరించారు.

# జెమిలి ఎన్నికలతో దేశం మొత్తం లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు...

- వన్ నేషన్ , వన్ ఎలక్షన్ తో దేశానికి ఎంతో మేలు...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ వెలుతురు మే 14:**

వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. "ఒక దేశం , ఒక ఎన్నిక " అంశంపై బిజెపి వన్ నేషన్ వన్ ఎలక్షన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ సాయిని మల్లేశం, కో కన్వీనర్ లు మాడ వెంకట్ రెడ్డి , వాసాల రమేష్ ల ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని కెమిస్ట్ భవన్లో మేధావులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై తమ అభిప్రాయాలను తెలియజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించి , ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించారనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనిపై 2017లో నీతి ఆయోగ్ తగిన కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిలీ ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన చేసిందన్నారు..కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తున్నాయ న్నారు.. అందుకే జెమిలీ ఎన్నికల విషయంలో రాజకీయ పార్టీలందరినీ ఏకాభిప్రాయానికి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఎన్నికలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ మేయర్ సునీల్ రావు , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు ,మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , సమావేశంలో పాల్గొన్న పలువురు మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మాట్లాడారు. . ఇట్టి సమావేశానికి ముందుగా పహల్గం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన వారికి, ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన సైనికులకు ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ ప్రోగ్రాంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ , బంగారు రాజేంద్ర ప్రసాద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వినర్ బోయిన పల్లి ప్రవీణ్ రావు , మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వినర్, కో కన్వీనర్ లు , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబానికి అండగా తుమ్మల యుగంధర్



**ఖమ్మం వెలుతురు మే 14:**

ఖమ్మం నగరంలోని లెనిన్ నగర్ వాసి షేక్ నాగుల్ షరీఫ్ తండ్రి నాగుల్ మీరా అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ లో ట్రీట్మెంట్ కోసం యువ నాయకుడిని వారి కుటుంబ సభ్యులు సంప్రదించగా 24గంటల్లోనే ముఖ్యమంత్రి సహాయనిధి( LOC) నుండి సుమారు 2,50,000 రూ మంజూరు చేయించిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు మన తుమ్మల యుగంధర్

## మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట మల్లేశం కుమారుల దోతి ఫంక్షన్ కార్యక్రమానికి హాజరైన కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు

**మర్రిగూడ మండలం వెలుతురు మే 14:**



నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం కొట్టాల గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట మల్లేశం ధర్మపత్ని ఘంట శాంతి కుమారుల యొక్క దోతి ఫంక్షన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ధర్మపత్ని రాజేశ్వరమ్మ గారలు వచ్చి వారి స్వగృహం కొట్టాలలో పవన్ గంట చరణ్ సాగర్, గంట వరుణ్ సాగర్, పవన్ సాగర్ లను అక్షింతలు వేసి దీవించారు మంచిగా చదువుకొని మీ అమ్మ నా ఇంట్లో యొక్క పేరు నిలబెట్టాలన్నారు .మేము వ్యవసాయ కుటుంబానికి చెందిన వారము ఈ ప్రాంతము సాగునీటితో మరియు త్రాగునీటితోను అదేవిధంగా ప్రతి గ్రామానికి రోడ్లు వేసినప్పుడే అభివృద్ధి జరుగుతుందనీ మాచిరకాల వాంఛ అందులో భాగంగానే మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అహర్నిశలు మునుగోడు అభివృద్ధిపైనే ఆలోచిస్తారు. వారిచిలకాల స్వప్నము ఈ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూములకు సాగునీరు అందించినప్పుడు అభివృద్ధి అవుతుందనేది అతనిమదిలో ఉంటుంది అందుకనే ప్రతి అంశంలోనూ వెనుకబడిన ప్రాంతమైన మునుగోడును అభివృద్ధి చేయాలనేది మా కుటుంబం యొక్క అభిలాష అది నెరవేరాలని ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మేము ఆలోచిస్తాము అందులో భాగంగానే రాజకీయంగా సేవ చేయడానికి మా కుటుంబం ఎల్లవేళల ముందు ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట మల్లేష్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, నడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మండల కేంద్రాలలో ఉన్న కరెంటు సమస్యలను గుర్తించాలి

- చండూరు పోలీస్ డివిజన్ ఏర్పాటు, గట్టుప్పల్ పోలీస్ స్టేషన్కు ఎఫ్ఐఆర్ అథారిటీ వెంటనే కల్పించాలని రాష్ట్ర డిజిపి కి ఫోన్
- మునుగోడు టౌన్ నుండి వయా దుబ్బకాలువ లక్ష్మీదేవి గూడెం రోడ్డును పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఈఈ కి ఫోన్
- మునుగోడు క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో సమావేశంలో గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి

**మునుగోడు వెలుతురు మే 14:**



మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో నెలకొని ఉన్న కరెంటు సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వాలని స్థానిక ముఖ్య నాయకులను ఆదేశించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిన్న విద్యుత్ శాఖ సీఎం డి ముషారఫ్ గారితో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి సమావేశమైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని వున్న కరెంటు సమస్యలు తీర్చాలని కోరారు.. తక్షణమే మండల కేంద్రాలలో ఉన్న కరెంటు ఇబ్బందులను వెంటనే గుర్తించి నివేదిక ఇవ్వాలని వెను వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు... వివిధ శుభకార్యాలకు హాజరవ్వడానికి మునుగోడు వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మునుగోడును సర్వతో ముఖాభివృద్ధి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను స్థానిక నాయకులతో చర్చించారు... ఈ సందర్భంగా మునుగోడు టౌన్ నుండి దుబ్బకాలువకు వెళ్లే రోడ్డు పూర్తికాలేదని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పంచాయతీరాజ్ డిఇ, ఈఈ లతో మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు గట్టుప్పల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేసే అథారిటీ ఇంకా రాలేదని గట్టుపల్ కు చెందిన నాయకులు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో... వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు... వెంటనే రాష్ట్ర డిజిపి జితేందర్ గారితో ఫోన్లో మాట్లాడి గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ ని పూర్తిస్థాయిలో ఎఫ్ఐఆర్ అథారిటీ కల్పించాలని, చండూరు రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ ఇంకా పోలీసు డివిజన్ కాలేదని( డి.ఎస్.పి ) వెంటనే పోలీస్ డివిజన్ ఏర్పాటుచేసి డీఎస్పీ పోస్టును మంజూరు చేయాలని కోరారు... వెంటనే నివేదిక తెప్పించుకొని పరిశీలించి పూర్తి చేస్తామని డి జి పి గారు గౌరవ ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి గారికి హామీ ఇచ్చారు...

## నూతన వదూవరులను ఆశీర్వదించిన నాయకులు...



**వెలుతురు, కల్వకుర్తి మే 14 :**

చారకొండ మండలం జేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మల్లెపాకుల పరుశు రామ్ సోదరుడు మల్లెపాకుల గణేష్, అఖిల వివాహ వేడుక బుధవారం వెల్దండ మండల పరిధిలోని బిజీ ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరి గింది. ఈ వేడుకలకు మాజీ ఎమ్మె ల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, రాష్ట్ర పోలిషన్ బోర్డు చైర్మన్ టాగూర్ బాలాజీ సింగ్, మాజీ ఎంపీటీసీ నృపాల్ నాయక్, మాజీ వార్డు సభ్యులు వెలిజాల వెంకటేష్, అరవింద, జైపాల్ నాయక్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభా కాంక్షలు తెలియజేశారు.

## పెంచిన ఇంజనీరింగ్ కాలేజీ ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి

- బీసీలకు 20 లోపు ర్యాంకు నిబంధనను ఎత్తివేయాలి.
- జాజుల లింగం గౌడ్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు మే 14:**

అడ్డగోలుగా రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాల ఫీజులు పెంచి విద్యార్థుల పైన భారమేయొద్దని బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగా కూడా అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మౌలిక వసతులు కూడా కల్పించకుండా విద్యను వ్యాపారం చేస్తున్నాయని అన్నారు వీటి మీద ఉన్నత విద్యా మండలి శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు అంతేకాకుండా బీసీలకు 20 ర్యాంక్ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షులుబూ బూర శ్రీనివాస్ గోదా రవీందర్ ఉన్నారు.

## ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సింహపురి కాలనీ విషాదం....

- భర్త వేధింపులు తాళలేక జాస్మిన్ అనే యువతి ఆత్మహత్య..
- భర్త పెండెం రాజశేఖర్ చంపారని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన యువతి తల్లిదండ్రులు...



**ఎల్బీనగర్ వెలుతురు మే 14:**

తన భర్త అతని కుటుంబ సభ్యులు తన కూతురుని వేధించి, చిత్రహింసలు పెట్టి ఉరివేసి చంపారని ఆరోపిస్తున్న తల్లిదండ్రులు.. అమ్మాయి తండ్రి కట్ట వెంకటేశ్వరరావు ఖమ్మంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేయుచున్నారు. గతంలో అనేక మార్లు ఇబ్బందులకు గురి చేస్తే ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ లో కేసు కూడా పెట్టడం జరిగింది పెద్దమనుషుల సమక్షంలో అనేకమార్లు పంచాయతీ కూడా పెట్టడం జరిగింది అనంతరం తప్పయినట్లుగా అంగీకరించి తన భార్యను తీసుకుని వెళ్ళినాడు అతను సైకోలాగా వ్యవహరించేవాడు అమ్మాయిని అనేకసార్లు గతంలో చిత్రహింసలకు గురి చేశాడు .. మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగినది. ఇప్పటివరకు చాలా సార్లు డబ్బుల కోసం అనేకసార్లు కొట్టడం జరిగిందని. అయిన కూడా మారలేదని తన కూతురును పొట్టన పెట్టుకోవటం జరిగిందని బోరున విలపిస్తున్న తల్లిదండ్రులు.. నిన్న సాయంత్రం తన అల్లుడు అయిన రాజశేఖర్ ఫోన్ చేసి మీ కూతురు ఉరి వేసుకొని చనిపోవటం జరిగింది అని తల్లిదండ్రులకు సమాచారం అందించటం జరిగింది.. యువతి తల్లిదండ్రులు వచ్చి చూసే సరికి తన కూతురు వంటిమీద విపరీతమైన గాయాలతో శరీరం అంత కమిలిపోయి ఉందని చిత్రహింసలు పెట్టీ వైరు తో ఉరి వేయటం జరిగింది అని ఆరోపిస్తున్న తల్లిదండ్రులు.. తమ కుమార్తెను చిత్రహింసలు పెట్టీ చంపిన రాజశేఖర్ ను అతని కుటుంబ సభ్యులను వెంటనే అరెస్ట్ చేసి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని మీడియా ముందు బోరున విలపిస్తున్న తల్లిదండ్రులు.



## సరస్వతి నది పుష్కరాలు- 2025 పోస్టర్ విడుదల

**హైదరాబాద్ వెలుతురు మే 14:**



తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుండి 26- వరకు జరగనున్న సరస్వతి నది పుష్కరాలు కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను అటవీ, పర్యావరణ & దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ విడుదల చేశారు.దఈ సందర్భంగా పర్యవరణ పరిరక్షణ ఆవశ్యకతని సూచిస్తూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ, నదులను పరిరక్షించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్లు (SUP) నిషేధించడం, బట్టలు ఉతకడం, వ్యర్థాలను సరిగ్గా నిర్వహణ నీటి కాలుష్యం నుండి చర్మ వ్యాధులను నివారించడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచడం అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల వాహన కాలుష్యం మరియు రద్దీ తగ్గుతుంది అని తెలిపారు. మనం సమిష్టి బాధ్యత తీసుకొని మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పుష్కరాల పవిత్రతను కాపాడుకోవడానికి చేతులు కలపాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

- ఇండియన్ ఆర్మీ హుంకారానికి తలొగ్గిన పాక్
- గొప్ప మనసు చాటుకున్న భారత్..
- పాక్ రెంజర్‌ను వదిలేసిన ఇండియన్ ఆర్మీ



**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**


భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ అంగీకారం నడుస్తుంది. ఈ క్రమంలో.. భారత్ జవాన్..పూర్ణమ్ కుమార్ షా.. 2025 ఏప్రిల్ 23న అనుకోకుండా బోర్డర్ దాటడంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ షాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇండియన్ ఆర్మీ పాక్ తో చర్చలు జరుపుతుంది.ఈ నేపథ్యంలో.. పాక్ రేంజర్ల అదుపులో ఉన్న BSF జవాన్ పూర్ణమ్ కుమార్ షాను భారత్ కు అప్పగించారు. బీఎస్ఎఫ్.. జవాన్ పూర్ణమ్ సాహును అటారీ బార్డర్ వద్ద సరిహద్దు దళాలకు పాక్ అప్పగించింది. దీన్ని బీఎస్ఎఫ్ అఫిషియల్ గా తెలిపింది. బీఎస్ఎఫ్ 182 క బెటాలియన్ కు చెందిన పూర్ణమ్.. పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ సెక్టార్ లో.. విధులు నిర్వర్తిస్తున్నారు.ఆయన ఏప్రిల్ 23న సరిహద్దు వద్ద కొంత మంది రైతులతో కలిసి గస్తీ కాస్తుండగా.. అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే చెట్టు కన్పించడంతో.. అక్కడ విశ్రాంతి తీసుకున్నాడు. అది పాక్ భూభాగంలో ఉన్న విషయం గుర్తించలేకపోయాడు. దీంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ ను కస్టడీలోకి తీసుకున్నాయి.ఈ క్రమంలో జవాన్ విడుదల కోసం.. రెండు దేశాల మధ్య భద్రత దళాలు చర్చలు జరిపాయి. ఈ క్రమంలో ప్రెగ్నెంట్ అయిన జవాన్ భార్య..కేంద్రాన్ని తన భర్తను విడిపించాలని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ పలు పర్యాయాలు పాక్ తో సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన పాక్.. పూర్ణమ్ ను విడుదల చేసింది. ప్రస్తుతం పూర్ణమ్ షాను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. ప్రస్తుతం మనదేశ జవాన్ కు ఇండియన్ ఆర్మీ వెంటనే సీక్రెట్ ప్రదేశంలో తీసుకెళ్లి పలు మెడికల్ టెస్టులు చేయిస్తుందని తెలుస్తోంది.గతంలో భారత వైమానిక దళం వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ భారత్ బార్డర్ దాటి పాక్ భూభాగంలోకి విమానం లాండ్ చేశాడు. దీంతో పాక్ రేంజర్ లు..అభినందన్ వర్ధమాన్ ను అదుపులోకి తీసుకున్నారు. అప్పుడు కూడా ఇండియా.. దాయాదితో చర్చలు జరిపింది. 10 రోజుల తర్వాత వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ ను పాక్ విడుదల చేసింది. ఆయనకు నిర్వహించిన టెస్టులే ఇప్పుడు బీఎస్ఎఫ్ జవాన్ కు కూడా నిర్వహిస్తారు. ముఖ్యంగా బీఎస్ఎఫ్ జవాన్ శరీరంలో ఏదైన బగ్ లేదా మరేదైన గూఢాచార్య పరికరాలు, చిప్ లు అతని శరీరంలో అమర్చారా..? అన్నదానిపై ఇండియన్ ఆర్మీ మెడికల్ అధికారులు నిర్వహిస్తారు. కొన్నిరోజుల పాటు.. బీఎస్ఎఫ్ జవాన్ ను సీక్రెట్ గా అబ్జర్వేషన్ లో ఉంచి, అతని కదలికల్ని ప్రత్యేకంగా అబ్జర్వ్ చేస్తారు. అప్పటి వరకు ఆయనను ఇతరులతో మాట్లాడటానికి కూడా అధికారులు అనుమతించరు.ముఖ్యంగా పాక్ అదుపులోకి తీసుకున్న తర్వాత జరిగిన పరిణామాలు.. మొదలైన విషయాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు జవాన్ తో లోతుగా విచారించనున్నారు. ఆయన చెప్పే విషయాలు, బాడీ మూవ్ మెంట్ అన్నింటిని కూడా సిబ్బంది పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సీక్రెట్ టెస్టుల్ని నిర్వహించి.. అతని శరీరం అంతా స్కాన్ చేసి.. ఆ తర్వాత మాత్రమే మరల అతనిని విధుల్లోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు ఇండియా,పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది. అయిన కూడా ఈ వివాదం మాత్రం ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉందని చెప్పుకోవచ్చు. ఇప్పటికే భారత్ ప్రధాని మోదీ.. ఇక మీద పాక్ నుంచి ఏచిన్న దాడి జరిగిన పాక్ పైయుద్ధం ప్రకటించి నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. పాక్ తమను పదే పదే అణుదాడులతో భయపెట్టాలని చూస్తుందన్నారు.తమ వద్ద ఉన్న అణుబాంబులు దీపావళి కోసం దాచుకోలేదని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిధి దాటితో పరిస్థితులు ఘోరంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే ప్రధాని మోదీ.. త్రివిధ దళాలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇండియా, పాక్ ల మధ్య సీజ్ ఫైర్ వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ దేశానికి చెందిన ఒక రెంజర్.. బార్డర్ దాటి మన దేశం భూభాగంలోకి ప్రవేశించాడు. ముహమ్మద్ అల్లాహ్ మన భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాడు.వెంటనే అతడ్ని ఇండియన్ ఆర్మీ అరెస్ట్ చేసింది. మరోవైపు గతంలో మన దేశానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా.. పాక్ భూభాగంలోకి అనుకొకుండా వెళ్లాడు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో మనం పాక్ రెంజర్ ను, పాక్ మన బీఎస్ఎఫ్ జవాన్ ను వదిలిపెట్టాయి.ముఖ్యంగా దౌత్యంతో ఈ సమస్య పరిష్కారం అయ్యింది. ఈ మేరకు పాక్ ఆర్మీ అధికారులు ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఈ మార్పిడి దౌత్య సంబంధాలలో సానుకూల మార్పును సూచిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చైనా మ్యాపులో అరుణాచల్

- పలు గ్రామాలకు చైనా పేర్లు
- డ్రాగన్‌కు భారత్ ఘాటు హెచ్చరిక

**న్యూఢిల్లీ,మే14( వెలుతురు):**

అరుణాచల్ ప్రదేశ్ అంశంలో చైనా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి ఖండించింది. ఆ రాష్ట్రాన్ని తమ మ్యాప్‌లో చైనా చూపించుకుంటున్నది. ఇక అరుణాచల్‌లోని పేర్లను కూడా చైనా మార్చేసింది. కొత్తగా పేర్లు పెట్టడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. దీనిపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. ఇదో వ్యర్థ ప్రయత్నమని పేర్కొన్నది. అరుణాచల్ ప్రదేశ్ తమ దేశ భూభాగమని ఇండియా వెల్లడించింది. దీనిపై వృధా ప్రయాసలు మానాలని హితువు చెప్పింది. అరుణాచల్‌ను జాంగ్‌నాన్‌గా చైనా రిఫర్ చేస్తున్నది. టిబెట్‌కు దక్షిణ భాగంగా తన మ్యాప్‌లో ప్రదర్శిస్తున్నది. డ్రాగన్ చేస్తున్న ఆ ప్రయత్నాలు ఇండియా కొట్టివేసింది. పేర్లు మార్చే పక్రియపై చర్యలు తీసుకోవాలని గతంలో రెండు దేశాల ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చాయి. భారత్‌లో అరుణాచల్ ప్రదేశ్ భూభాగం అని, ఆ రాష్ట్రాన్ని తమ నుంచి వేరు చేయలేరని విదేశాంగ శాఖ తెలిపింది. చైనా పేర్లను సృష్టిస్తోందని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. ఇండియాలో అరుణాచల్ అంతర్గతమని, విడదీయలేదని విదేశాంగ శాఖ తెలిపింది. గత ఏడాది ఏప్రిల్‌లో రెండు దేశాలు అనేక ప్రాంతాలకు పేర్లు పెట్టాయి. అరుణాచల్ ప్రదేశ్‌లో ఉన్న కొన్ని పట్టణాలక చైనా పేర్లు పెట్టింది. దీనికి బదులుగా టిబెట్‌లో ఉన్న 30 ప్రాంతాలకు ఇండియా పేర్లు పెట్టిన విషయం తెలిసిందే. పేర్లు పెట్టే పక్రియతో చైనా రాజకీయం చేస్తున్నట్లు ఇండియా ఆరోపించింది. అంతర్జాతీయ చట్టాలు, ద్వైపాక్షి ఒప్పందాల ప్రకారం ఆ పక్రియ నిలవదన్నారు.




# ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, బాదావత్ సంతోష్

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి గిరిజనుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పర్యవేక్షించారు. ఈనెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి గాను రూపుదిద్దుకున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గిరిజనుల భూముల అభివృద్ధికి, సాగునీటి సదుపాయాల కల్పనకు, జీవనోపాధి మెరుగుదలకు దోహదపడేలా రూ. 12,600 కోట్ల వ్యయంతో ఈ పథకం



హెలిప్యాడ్ కు సంబంధించి భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బాధావత్సంతో కలిసి పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్

అమలు చేయనున్నారు. మొత్తం 6 లక్షల ఎకరాల గిరిజన భూములు ఈ పథకానికి ఎంపిక కావడం ద్వారా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ద్వారా 2.10 లక్షల మంది గిరిజన రైతులు లబ్ధిపొందనున్నారు అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గిరిజన ప్రజల సంక్షేమం కొరకు ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాస



గిరిజన రైతుల వ్యవసాయ భూములలో వేసిన బోరు బావుల ద్వారా నీటి దారాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

పథకం యొక్క ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. సభా వేదిక నిర్మాణ పనులు పర్యవేక్షిస్తూ కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించి, భద్రత ప్రమాణాలకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం యొక్క లబ్ధిదారుల భూములలో వేయించిన బోర్ బావులకు, సౌర విద్యుత్ ద్వారా పంపు సెట్లను అమర్చిన విధానాన్ని పరిశీలించారు, బోర్ పంపులను స్టార్ట్ చేసి జలధారల ను పరిశీలించారు. చెంచు గిరిజన రైతుల ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా భూములలో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ మొక్కలు నాటాల్సిన గుంతలను వర్మీ కంపోస్టు ఎరువులతో నింపిన పద్ధతులను డ్రిప్ పైపులను, స్పింకర్ల ఏర్పాట్లను పరిశీలించారు. రేపటి లోగా మొక్కలను నాటాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం విజయవంతంగా అమలయ్యేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని, అధికారులు కలసికట్టుగా పనిచేయాలని ఆయన తెలిపారు. పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్నది ప్రభుత్వ లక్ష్యమని అన్ని ఏర్పాట్లు మే 17 లోగా పూర్తి చేయాలని, రేపటి లోగా మొక్కల నాటకం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ అధికారి చిన్న ఓబులేసు, డి పి ఓ రామ్మోహన్ రావు, అచ్చంపేట ఆర్డీవో మాధవి,ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం, జగన్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారినీ హేమలత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోరు బావులకు అమర్చిన సౌర విద్యుత్ సిష్టాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



# రేవంత్ టార్గెట్ గా హైడ్రాపై ఈటెల బాణాలు

**హైదరాబాద్, మే 14, ( వెలుతురు)**

బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌పై ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా.. ఇళ్లు కూల్చడమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటారు.. అని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలు నిర్లక్ష్యం చేసి.. హైడ్రా పేరుతో పక్కా ఇళ్లను కూలగొట్టే పనిలో ఉన్నారని.. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపించారు. 1965లో అల్వాల్‌లో ఏర్పడిన కాలనీనిలో ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేస్తూ.. గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అక్కడ జనావాసాలకు ఆస్కారం లేదని.. అప్పుడు ఇల్లు కట్టుకున్నారని వివరించారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోందని ఈటెల వ్యాఖ్యానించారు.'ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. మేం ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నడు. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చినవాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా స్టేట్‌మెంట్ ఇస్తున్నడు. ఇంటెలిజన్స్ వ్యవస్థను అడిగినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తారు. అయినా ఎందుకు వినడం లేదు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటరు. ఆయనకు ఆయనే చెప్పుకుంటున్నరు.. క్రాక్ అని. ఇలానే నల్లచెరువులో హైడ్రాతో ఇల్లు కూలగొట్టినప్పుడు.. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది' అని ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు.'ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బాధపడ్తుంటే.. ఆత్మహత్య



చేసుకుంటుంటే.. నవ్వేవాళ్లను సైకో అంటరు. కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు. అంతిమ న్యాయ నిర్ణేత జడ్జి. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది. కానీ అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటరు. నేను ఆనాడు ఏ పైఅధికారితో మాట్లాడినా కూడా.. కూలగొట్టడం లేదని, ఆక్రమించుకోవడం లేదని చెప్పారు. చివరకు కిరాయికి ఉండే వాళ్లతో దొంగ స్టేట్ మెంట్లు ఇప్పించారు' అని ఈటెల మండిపడ్డారు.'గత 5-10 ఏళ్ల కిందట నిర్మించిన ఇండ్లను, కట్టడాలను కూలగొట్టమని హైడ్రా ప్రకటించింది. మళ్లీ బాచుపల్లి, ప్రగతి నగర్‌లో 5-7 అంతస్థుల భవనాలను కూలగొడతామని నోటీసులిచ్చారు. అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆర్తనాదాలు పెట్టారు. మచ్చబొల్లారంలో 133 డివిజన్‌లో ఒక హిందూ శ్మశానవాటికతో పాటు.. ముస్లిం శ్మశానవాటికలు ఉన్నాయి. ఇవి గవర్నమెంట్ భూమిలో వెలిసినవి కాదు. ఈ శ్మశాన వాటిక కోసం సామల వెంకట్ రెడ్డి అనే భూదాత 20 ఎకరాల భూమి కొని.. 5 ఎకరాల భూమి ముస్లిం శ్మశానవాటికకు, 15 ఎకరాల భూమిని హిందూ శ్మశానవాటికకకు ఇచ్చారు. మచ్చబొల్లారం చుట్టూ 55 కాలనీలు ఉంటాయి. అక్కడ భూముల్లో కూడా కూల్చివేతలు చేశారు' అని రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.'రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి. నేను ఆరు బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన మాజీ ఆర్థిక మంత్రిని. సంవత్సరానికి రూ.5 వేలు కూడా అదనంగా ఖర్చుపెట్టే ఆస్కారం లేదని రేవంత్ రెడ్డికి చెప్పిన. 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 పనులకు అనేక రకాలుగా అబద్ధాలు చెప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి. 15 నెలల పాలనలోనే ప్రజలకు ఈ విషయం అర్థమైంది' అని ఈటెల వ్యాఖ్యానించారు.

# ఐటీ కారిడార్లలో అండర్ పాస్‌లు

**హైదరాబాద్, మే 14, ( వెలుతురు)**

ప్రపంచ వ్యాప్త కంపెనీలకు కేంద్రంగా మారిన ఐటీ కారిడార్‌కు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ఉద్యోగులు అనేక రవాణా మార్గాల ద్వారా ప్రతిరోజు రాకపోకలు సాగిస్తున్నారు. మెట్రో రైలు.. ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నప్పటికీ, అవి ఉద్యోగుల అవసరాలకు తగినంతగా లేవు. దీని కారణంగా.. చాలా మంది ఉద్యోగులు కంపెనీల క్యాబ్‌లు, బస్సులు.. వారి సొంత వాహనాలైన కార్లు, ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారు. ఇది సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తోంది. ఈ సమస్యను గుర్తించిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. ప్రస్తుత అవసరాలను పరిగణనలోకి తీసుకోవడమే కాకుండా.. భవిష్యత్తులో తలెత్తే ట్రాఫిక్ సమస్యలను కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు.సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, తెలంగాణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి.. ఇతర ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి అధికారులతో కలిసి రోడ్ల విస్తరణతో పాటు ప్రధాన రహదారులకు ప్రత్యామ్నాయంగా కొత్త లింక్ రోడ్లను నిర్మించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. సైబరాబాద్ పరిధిలోని వివిధ ఐటీ సెజ్‌లలో తెలంగాణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) మౌలిక సదుపాయాలను అందిస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్, నార్సింగ్, మణికొండ మునిసిపాలిటీ, తెల్లాపూర్ మునిసిపాలిటీలు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాయి. ప్రతిరోజు రోడ్లపై ట్రాఫిక్ పరిస్థితులను అధ్యయనం చేసిన పోలీసులు, ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులకు ప్రత్యామ్నాయంగా కొత్త లింక్ రోడ్లను అభివృద్ధి చేయాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా.. గచ్చిబౌలి రాంకీ టవర్స్ నుండి కొండాపూర్ డిఎల్ఎఫ్ సెజ్ మీదుగా ట్రిపుల్ ఐటీ జంక్షన్ వరకు ఉన్న రహదారిని విస్తరిస్తే.. భవిష్యత్తులో గచ్చిబౌలి ప్రధాన కూడలిలో ట్రాఫిక్



గణనీయంగా తగ్గుతుందని పోలీసులు సూచించారు. మాదాపూర్ రత్నదీప్ నుండి రహేజా మైండ్ స్పేస్ ఐటీ సెజ్ మీదుగా టీ హబ్ జంక్షన్ రోడ్డుకు కలిపేలా కొత్త రహదారిని అభివృద్ధి చేయాలని కూడా ప్రతిపాదించారు. రాయదుర్గం మైండ్ స్పేస్ జంక్షన్ సమీపంలోని టీ హబ్ వైపు నుండి ఓఆర్ఆర్ గచ్చిబౌలికి వెళ్లే మార్గంలో మరొక అండర్ పాస్ నిర్మిస్తే, జూబ్లీహిల్స్ నుండి దుర్గం కేబుల్ బ్రిడ్జి మీదుగా వచ్చే ట్రాఫిక్ సాఫీగా ఓఆర్ఆర్ మీదుగా గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, నానక్ రాంగూడ వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు అధికారులకు వివరించారు.

సత్వా నాలెడ్జ్ క్యాపిటల్ నుండి హయత్.. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని హయత్ నుండి వేవ్ రాక్ వరకు రహదారి విస్తరణ చేపట్టాలని ట్రాఫిక్ జాయింట్ సీపీ సూచనలు చేశారు.వీటితో పాటు.. పాదచారుల భద్రత కోసం గచ్చిబౌలి, ఐకియా వంటి ప్రాంతాల్లో అండర్ పాస్‌లతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని, పాదచారులకు సురక్షితమైన రోడ్డు దాటడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని ప్రతిపాదించారు. ఫుట్‌పాత్‌లను పాదచారులకు అనుకూలంగా రూపొందించాలని కూడా ట్రాఫిక్ పోలీసులు సూచించారు.



# జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

- భూకబ్జా కేసులో సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్
- దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని షరతులు



**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**
ఆర్మూర్ మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డికి సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. మొయినాబాద్ ప్రాంతంలో ప్రైవేటు భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ వ్యవహారంలో దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. గతంలో ఇదే భూ వివాదానికి సంబంధించి జీవన్ రెడ్డి దాఖలు చేసుకున్న పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దర్యాప్తు ప్రక్రియకు సంపూర్ణంగా సహకరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జీవన్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, జీవన్ రెడ్డి తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది, ఇదే కేసుకు సంబంధించి ఆయన కుటుంబ సభ్యులకు ఇప్పటికే బెయిల్ లభించిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం, జీవన్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని, విచారణ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు కల్పించరాదని స్పష్టం చేసింది. ఒకవేళ దర్యాప్తునకు సహకరించని పక్షంలో, సంబంధిత విచారణాధికారులు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సుప్రీంకోర్టు వెసులుబాటు కల్పించింది.

# వైసీపీకి వరుస షాక్‌లు


- కడప మేయర్ సురేశ్‌బాబుపై అనర్హత వేటు



**అమరావతి, మే14 ( వెలుతురు):**
ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయనను మేయర్ పదవి నుంచి తొలిగించింది. అవినీతి ఆరోపణలతో పాటు ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డిని అవమానించడం, కుటుంబ సభ్యులకు అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టడంపై గత మార్చి 24న సురేశ్‌బాబుకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై రూ. 35లక్షల మేర అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 23న ఏడుగురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. అయితే, వారిని సురేశ్‌బాబు సస్పెండ్ చేయడం తీవ్ర రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆయనను విజిలెన్స్ నివేదిక ఆధారంగా మేయర్ బాధ్యతల నుంచి తప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# లక్డీకపూల్‌లో మాజీ సీఎం రోశయ్య కాంస్య విగ్రహం!

- మెట్రో స్టేషన్ సమీపంలో ప్రతిష్ఠాపనకు నిర్ణయం




**హైదరాబాద్, మే14 ( వెలుతురు):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దివంగత కొణిజేటి రోశయ్య స్మారకార్థం ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) నిర్ణయించింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలోని లక్డీకపూల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న కూడలిలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠాపించనున్నారు. తొమ్మిది అడుగుల ఎత్తు ఉండే ఈ కాంస్య విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జీహెచ్‌ఎంసీ అధికారులు ఇప్పటికే టెండర్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి బిడ్‌లను ఆహ్వానిస్తున్నారు. జూలై 4వ తేదీన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని జీహెచ్‌ఎంసీ భావిస్తోంది. ఈ దిశగా ఏర్పాట్లు ముమ్మరం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం పాటు ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా విశేష సేవలు అందించారు. ఆయన రాజకీయ అనుభవం, పరిపాలనా దక్షత తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

# చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

- యుద్ధ సమయాన బయటపడిన చైనా, టర్కీ బుద్ధి
- చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు
- పాకిస్థాన్‌కి అండగా ఉంటామని చైనా ముందే ప్రకటన



**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**
జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో హిందూ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి తర్వాత భారత్ దానికి కారణమైన వారిని శిక్షించేందుకు 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం పాకిస్థాన్ లోపల ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసి, ప్రపంచానికి తన సైనిక శక్తిని చాటింది. ఈ విజయాన్ని అంతర్జాతీయ వేదికపై పంచుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో 70 దేశాల రక్షణ ప్రతినిధులను ఒక ప్రత్యేక సమావేశానికి ఆహ్వానించింది. కానీ, ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించలేదు. ఎందుకంటే.. చైనా.. పాకిస్థాన్‌కి అండగా ఉంటామని ముందే ప్రకటించింది. ఇక పాకిస్థాన్‌కు సన్నిహితంగా మారిన టర్కీని సమావేశానికి భారత్ ఆహ్వానించినప్పటికీ, ఆ దేశ రక్షణ ప్రతినిధి రావడం అవసరం లేదని భావించారు. చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయి. పాకిస్థాన్‌ని నిరంతర స్నేహితుడిలా మారిన చైనా, భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కి ఆయుధాలు సరఫరా చేస్తోంది. అంతేకాదు.. పాక్‌తో కలిసి.. భారత్‌కి వ్యతిరేకంగా చాలా కుట్రలు పన్నుతోంది. అందుకే భారత్ ఈ సమావేశానికి చైనాను పూర్తిగా దూరం పెట్టింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్, పాకిస్థాన్ సరిహద్దులో చైనా తయారుచేసి, ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను ధ్వంసం చేసింది. ఈ సమాచారం చైనా ముందు బహిర్గతం కాకూడదని భారత్ భావించింది. అందుకే ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించడం వ్యూహాత్మకంగా సరైనది కాదని నిర్ణయించింది. పాకిస్థాన్‌కు మరో సన్నిహిత స్నేహితుడైన టర్కీని ఈ సమావేశానికి ఆహ్వానించారు, కానీ ఆ దేశ ప్రతినిధి రాకుండా నిరాకరించారు. టర్కీ ఒక జూనియర్ అధికారిని పంపాలని భావించింది, కానీ భారత్ అలాంటి తక్కువ స్థాయి ప్రాతినిధ్యాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది. దీని అర్థం స్పష్టం. భారత్ ఇప్పుడు దౌత్యపరంగా కూడా తన స్నేహితులు, శత్రువులు ఎవరనే విషయాన్ని నిర్ణయిస్తోంది. ఈ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా 70 దేశాల ప్రతినిధులకు ఆపరేషన్ సిందూర్ విజయాల గురించి వివరించారు. సైన్యం, వాయుసేన, నౌకాదళం, అంతరిక్షం, సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను కలిపి, ఉగ్రవాద కేంద్రాలను ఎలా నాశనం చేశారో వివరించారు. ఈ దాడి కేవలం ఉగ్రవాదులపైనే జరిగిందనీ, పాకిస్థాన్‌లో సామాన్య పౌరులపై కాదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలను కూడా ఈ సమావేశంలో బట్టబయలు చేశారు. సమాచార యుద్ధంలో కూడా భారత్, పాకిస్థాన్‌ను ఎలా వెనక్కి నెట్టిందో చూపించారు. అంతర్జాతీయ వేదికపై కచ్చితమైన వాస్తవాలతో భారత్ వాదనను బలంగా ప్రదర్శించారు. ఈ ఘటనను బట్టీ.. భారత్ ఇప్పుడు సరిహద్దుల దగ్గర మాత్రమే కాకుండా, దౌత్యపరమైన అంశాల్లో కూడా తన స్థానాన్ని బలోపేతం చేస్తోందని స్పష్టం చేసింది. చైనా, టర్కీలకు ఒక రకమైన హెచ్చరికలు పంపినట్లైంది. ఈ రెండు దేశాలూ.. భారత్ దృష్టిలో ఇప్పుడు బ్యాడ్ నేమ్ తెచ్చుకున్నాయి. ఈ యుద్ధం ద్వారా భారత్‌కి రష్యా మరింత దగ్గర అవ్వగా.. చైనా, టర్కీ బుద్ధి బయటపడింది. ఆ రెండు దేశాలతో అప్రమత్తంగా ఉండాలనే విషయం స్పష్టమైంది.

# లాభాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్..

## వరుసగా మూడో రోజు లాభపడ్డ దేశీయ రక్షణ రంగ షేర్లు




**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**
దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నాటి ట్రేడింగ్‌ను లాభాలతో ముగించాయి. మెటల్, స్థిరాస్తి, మరియు సాంకేతిక రంగాల షేర్లలో కనిపించిన కొనుగోళ్ల ఆసక్తి మార్కెట్లకు దన్నుగా నిలిచింది. ముఖ్యంగా, దేశీయ రక్షణ రంగ షేర్లు వరుసగా మూడో సెషన్‌లోనూ తమ లాభాల పరంపరను కొనసాగించడం గమనార్హం. ఈ రంగంలో పెట్టుబడిదారుల నుంచి స్థిరమైన కొనుగోళ్ల మద్దతు లభించింది. ఆరంభంలో కొంత ఒడిదొడుకులు ఎదురైనప్పటికీ, ఇన్వెస్టర్ల సెంటిమెంట్ సానుకూలంగా ఉండటంతో కీలక సూచీలు లాభాల్లో స్థిరపడ్డాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 182 పాయింట్లు (0.22 శాతం) పెరిగి 81,330.56 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 88 పాయింట్లు (0.36 శాతం) వృద్ధి చెంది 24,666 వద్ద ముగిసింది. నిఫ్టీలో కీలక ఆప్షన్ స్థాయిలను పరిశీలిస్తే, 25,000 మరియు 25,500 స్థాయిలు ప్రధాన కాల్ రెసిస్టెన్స్‌లుగా, 24,000 మరియు 24,500 స్థాయిలు పుట్ సపోర్ట్‌లుగా ఉన్నాయని నిపుణులు తెలిపారు. ఆషికా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీకి చెందిన సుందర్ కేవత్ మాట్లాడుతూ, 0.72 వద్ద ఉన్న పుట్-కాల్ నిష్పత్తి (పీసీఆర్) మార్కెట్లో స్వల్ప ప్రతికూల ధోరణిని సూచిస్తోందని అన్నారు. సెన్సెక్స్ 30 షేర్లలో, టాటా స్టీల్ 3.88 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాతి స్థానాల్లో ఎటర్నల్ (2.18 శాతం), టెక్ మహీంద్రా (2.02 శాతం), మారుతీ సుజుకీ ఇండియా (1.66 శాతం) తదితర షేర్లు లాభపడ్డాయి. మరోవైపు, ఏషియన్ పెయింట్స్ షేరు 1.78 శాతం నష్టపోయి రూ. 2,283.65 వద్ద ముగిసి, అత్యధికంగా నష్టపోయిన షేరుగా నిలిచింది. టాటా మోటార్స్ (1.26 శాతం), కోటక్ మహీంద్రా బ్యాంక్ (1.11 శాతం) కూడా నష్టాలను చవిచూశాయి. ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.13 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 1.36 శాతం చొప్పున పెరిగాయి. ఇది మధ్య, చిన్న తరహా షేర్లపై ఇన్వెస్టర్ల ఆసక్తిని ప్రతిఫలించింది. ఏప్రిల్ నెలకు గాను దేశ రిటైల్ ద్రవ్యోల్బణం గత ఆరేళ్లలో కనిష్ఠ స్థాయికి చేరడం మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలపరిచింది. ప్రధానంగా ఆహార పదార్థాల ధరలు తగ్గడం ఇందుకు దోహదపడింది. ఈ పరిణామం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలను పెంచింది. అంతర్జాతీయంగా కూడా సానుకూల సంకేతాలు అందాయి. అమెరికాలో వినియోగదారుల ద్రవ్యోల్బణం అంచనాల కంటే తక్కువగా నమోదు కావడంతో, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లపై ఆందోళనలు తగ్గాయి. దీంతో ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్తులో మరింత సానుకూల వైఖరి అవలంబించవచ్చనే ఆశలు చిగురించాయి. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌కు చెందిన దిలీప్ పర్మార్ మాట్లాడుతూ, "ముడిచమురు ధరలు తగ్గడం మరియు డాలర్ విలువ బలహీనపడటం వంటి అంశాలు మార్కెట్లకు, ముఖ్యంగా ఇంట్రా-డే ట్రేడింగ్‌లో దేశీయ కరెన్సీకి మద్దతునిచ్చాయి" అని తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ అంశాలు అనుకూలంగా ఉండటంతో సమీప భవిష్యత్తులో ఇన్వెస్టర్ల విశ్వాసం బలంగా కొనసాగవచ్చని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.

# నీరజ్ చోప్రాకు విశిష్ట గౌరవం

## టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా



**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**
భారత జావెలిన్ త్రో స్టార్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా అరుదైన గౌరవం దక్కింది. భారత ప్రాదేశిక సైన్యం (టెరిటోరియల్ ఆర్మీ) అతడికి గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేసింది. ఈ నియామకం ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రభుత్వ అధికారిక పత్రిక అయిన 'ది గెజిట్ ఆఫ్ ఇండియా' ఈ నియామకానికి సంబంధించిన వివరాలను ప్రచురించింది. "టెరిటోరియల్ ఆర్మీ రెగ్యులేషన్స్, 1948లోని పారా-31 ద్వారా సంక్రమించిన అధికారాలను అనుసరించి, రాష్ట్రపతి మాజీ సుబేదార్ మేజర్ నీరజ్ చోప్రా, పీవీఎస్ఎం, పద్మశ్రీ, వీఎస్ఎం (గ్రామం %డ% పోస్ట్ ఆఫీస్ ఖాంద్రా, పానిపట్, హర్యానా) గారికి 2025 ఏప్రిల్ 16 నుంచి ఈ గౌరవ హోదాను ప్రదానం చేస్తున్నారు" అని మిలిటరీ వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ, మేజర్ జనరల్ జీఎస్ చౌధరి పేరిట విడుదలైన ప్రకటనలో స్పష్టం చేశారు. గతంలో పలువురు ప్రముఖ క్రీడాకారులకు కూడా ఇటువంటి గౌరవ హోదాలు లభించాయి. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్‌లకు టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ హోదాలు దక్కాయి. అదేవిధంగా, 2008 బీజింగ్ ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, షూటర్ అభినవ్ బింద్రాకు 2011లో టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు 2010లో భారత వైమానిక దళం (IAF) గ్రూప్ కెప్టెన్ గౌరవ హోదాను ప్రదానం చేశారు. నీరజ్ చోప్రా 2016 ఆగస్టు 26న భారత సైన్యంలో నాయబ్ సుబేదార్ హోదాలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీఓ)గా చేరారు. జావెలిన్ త్రో క్రీడాంశంలో తన ప్రతిభతో భారత్ కు అంతర్జాతీయంగా గుర్తింపు అందించాడు. టోక్యో ఒలింపిక్స్ లో స్వర్ణంతో చరిత్ర సృష్టించాడు. అతడి సేవలకు గుర్తింపుగా 2018లో అర్జున అవార్డు, 2021లో విశిష్ట సేవా పతకం లభించాయి. అదే సంవత్సరంలో చోప్రా సుబేదార్‌గా పదోన్నతి పొందాడు. 2022లో భారత సాయుధ దళాల అత్యున్నత శాంతి సమయ పతకం అయిన పరమ విశిష్ట సేవా పతకం స్వీకరించిన అనంతరం, రెండేళ్ల తర్వాత సుబేదార్ మేజర్‌గా పదోన్నతి పొందాడు.

### అమెరికాలో అనారోగ్యంలో నల్లగొండ విద్యార్థిని మృతి

**నల్లగొండ, మే14 ( వెలుతురు):**
అమెరికాలో నల్గొండ విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందింది. నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం పందెనపల్లికి చెందిన కొండి వెంకట్ రెడ్డి, శోభారాణి దంపతులకు కుమార్తె ప్రియాం(26) ఎమ్మెస్ చదువేందుకు అమెరికా వెళ్లింది. అమెరికాలోని అలబామా యూనివర్సిటీలో ఎమ్మెస్ పూర్తి చేసిన ప్రియాంక.. అక్కడే పార్ట్ టైం వర్క్ చేస్తోంది. అయితే, ప్రియాంక దంత సంబంధిత అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లగా.. వైద్యులు టెస్టులు చేసి ఆమెకు బ్లడ్ క్యాన్సర్ ఉన్నట్లు చెప్పారు. ఈ క్రమంలో స్నానం చేసేందుకు వెళ్లిన ప్రియాంక బాత్రూంలో పడిపోయి అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించిన స్నేహితులు.. వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరీక్షించిన డాక్టర్లు.. బ్రెయిన్ డెడ్ అయ్యిందని.. దాంతో ప్రియాంక మరణించినట్లు నిర్ధారించారు. పై చదువుల కోసం వెళ్లిన కూతురు మరణవార్త విని ప్రియాంక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# కడప జిల్లాలో తీవ్ర విషాదం

- చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు



**కడప, మే14 ( వెలుతురు):**
వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తూ చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుందీ విషాదం. ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగింది. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి. దీంతో వెంటనే అధికారులకు సమచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు నాలుగు మృతదేహాలు బయటపడగా.. మరో బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన వారిని దీక్షిత్, తరుణ్, పార్థు, చరణ్ గా గుర్తించారు. మరో బాలుడు హర్ష ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. చనిపోయిన పిల్లలంతా పన్నెండేళ్లలోపు చిన్నారులేనని తెలిపారు. కాగా, మృతదేహాలు బయటపడడంతో చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. చెరువులో ఈత కోసం మొత్తం ఏడుగురు బాలురు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు. అయితే, మార్గమధ్యలో ఓ బాలుడు ఏడ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఏడుస్తున్న ఆ బాలుడిని తీసుకుని మరొక బాలుడు వెనుతిరిగారు. దీంతో వారిద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

# పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్

- స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటన




**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**

పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్ ఇచ్చింది. ఓవైపు భారత్‌తో పాక్ యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. తాము పాక్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటించుకుంది. తమకు తామే స్వతంత్ర దేశంగా ఏర్పడినట్టు వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సన్నాహాలు చేస్తున్నామని రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం ఫొటోలు జాతీయ చిహ్నం జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తుంది బలూచిస్థాన్. 70 ఏళ్లుగా బలూచిస్తాన్ ప్రజలను పాక్ అణచివేస్తుందంటూ ప్రధాని మోడీకి, ఐక్యరాజ్యసమితికి బలూచ్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఖ రాసింది. తమను స్వతంత్ర దేశంగా గుర్తించాలని అందులో పేర్కొంది. భారత్ సహా ఇతర దేశాలు తమ ఎంబసీలు ఏర్పాటు చేసుకోవాలని కోరింది.

# మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం

- పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారిక ప్రకటన



**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**

భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసి విరుచుకుపడింది. ఈ వైమానిక దాడుల్లో అనేక మంది టెర్రరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజార్ ఫ్యామిలీకి చెందిన 14 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం అందజేస్తామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారికంగా ప్రకటన చేశారు. ఈ ప్రకారం, మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం వచ్చే అవకాశముంది. వైమానిక దాడుల్లో తన సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మరదలు, మరో ఐదుగురు చిన్నారులు మృతిచెందినట్లు మసూద్ అజార్ ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. మసూద్ అజార్ ఫ్యామిలీలో ప్రస్తుతం అతనొక్కడే బ్రతికి ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో ప్రాణాలు కోల్పోయిన ఆ 14 మందికి అతనే వారసుడు కాబట్టి, పాకిస్థాన్ ప్రభుత్వం ఇచ్చే రూ. 14 కోట్లు అతనికే దక్కుతాయని అంచనా వేస్తున్నారు.

# భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

- చైనా ప్రభుత్వ అధికార మీడియా ఖాతాల నిషేధం




**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**

భారత సాయుధ బలగాలపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నాయన్న కారణంతో భారత ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. చైనా ప్రభుత్వ అధికార మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్ మరియు జిన్హువా కు చెందిన ఎక్స్ ఖాతాలను నిషేధించింది. ఈ సందర్భంగా, చైనాలోని భారత రాయబార కార్యాలయం ఇటీవల వాటిని తప్పుడు వార్తల ప్రచారం చేయొద్దని హెచ్చరించినా, అవి తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని కొనసాగించడంతో ఈ చర్య తీసుకుంది. పాకిస్థాన్ అనుకూల ఖాతాలు మరియు కొన్ని అంతర్జాతీయ మీడియా వేదికలు భారత రాఫెల్ యుద్ధ విమానం కూల్చివేశారన్న తప్పుడు వార్తను వైరల్ చేయగా, పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందం దానిని తప్పుడు సమాచారం అని ఖండించింది. పాకిస్తాన్ ప్రచారం చేసిన ఫోటో 2021లో పంజాబ్‌లోని మోగా జిల్లాలో కూలిన మిగ్-21 కు సంబంధించినదని అధికారికంగా స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల పేర్ల మార్పుపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందన ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు చైనా నకిలీ పేర్లు పెట్టడాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. "అరుణాచల్ ప్రదేశ్ భారతదేశానికి విడదీయరాని భాగం" అని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ు "చైనా ఎన్నిసార్లు పేర్లు పెట్టినా వాస్తవం మారదు" అని పేర్కొన్నారు.

# మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తొలగింపు

**పల్నాడు,మే14( వెలుతురు):**

పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ కిశోర్‌కు కూటమి ప్రభుత్వం నుంచి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. కిశోర్‌ను ఛైర్మన్ పదవి నుంచి తొలగిస్తూ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఛైర్మన్ పదవి దుర్వినియోగం చేశారని, మున్సిపల్ చట్టం సెక్షన్ 16(1) ఉల్లంఘించారని అతనిపై ఆరోపణలు ఉన్నాయి. అనుమతిలేకుండా వరుసగా 15 సార్లు కౌన్సిల్ భేటీ-లకు కిశోర్ గైర్హాజరయ్యారు. దీంతో మున్సిపల్ ఛైర్మన్‌గా అతన్ని తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

# ఈ సంవత్సరం కుంభవృష్టి!!

- జోరందుకున్న నైరుతీ రుతుపవనాలు!
- మే 27న కేరళను తాకే అవకాశం
- మే 31లోగా రాష్ట్రంలో విస్తరించే అవకాశం




**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**

నైరుతీ రుతుపవనాలు మే 13న దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. ఇంత త్వరగా రావడం గత ఏడు సంవత్సరాల్లో ఇదే తొలిసారి. ఈ కారణంగా.. ఆగ్రేడీ అండమాన్ సముద్రం దగ్గర మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ గాలులు ఇప్పుడు కేరళవైపు తమ ప్రయాణం సాగిస్తాయి. ఇవి మే 27 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా. ఐతే.. ఇప్పటికే కేరళతోపాటూ.. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతీ ఆగమన సమయంలో ఇలా వర్షాలు కురుస్తుండటం కలిసొచ్చే అంశం.వాతావరణంలో వచ్చిన మార్పులు.. ఈ సంవత్సరం అతి భారీ, కుండపోత వర్షాలు కురిపించేందుకు అనుకూలంగా ఉన్నాయి. పైగా నాలుగు రోజులు ముందే వస్తున్నాయి కాబట్టి.. ఈ సంవత్సరం సాధారణంగా కంటే కొంత ఎక్కువగా.. 104 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది అని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మామూలుగా జూన్ 1న కేరళను తాకే నైరుతీ రుతుపవనాలు.. ఈసారి 27నే తాకేలా ఉండటం వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లోకి కూడా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.అంచనాలకు తగినట్లే మే 27న కేరళను తాకితే.. 28, 29 తేదీల్లో కర్ణాటకలో విస్తరించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 30, 31 తేదీల్లో తమిళనాడు, ఏపీలోని రాయలసీమలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. క్రమంగా అవి ఏపీ, తెలంగాణ అంతటా విస్తరించగలవు. ఐతే.. ఇక్కడే ఒక సమస్య ఉంది. ప్రతీ సంవత్సరం నైరుతీ గాలులు ఏపీ, తెలంగాణకు త్వరగా రావట్లేదు. మన రాష్ట్రాలకు వచ్చేసరికి నెమ్మది అయిపోతున్నాయి. ఇందుకు కారణం.. బంగాళాఖాతం నుంచి వ్యతిరేక దిశలో వచ్చే గాలులే. అందువల్ల జూన్ 2వ వారంలో ఏపీ, తెలంగాణలోకి నైరుతీ రుతుపవనాలు వచ్చే అవకాశాలు ఉంటాయనుకోవచ్చు.మామూలుగా మనం వర్షాల కోసం నైరుతీ గాలులపై ఆధారపడతాం. ఈసారి ఆ అవసరం ఎక్కువగా రావట్లేదు. నైరుతీ రాకముందే.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రెండు రాష్ట్రాల్లో తరచూ కురుస్తూనే ఉన్నాయి. పగలంతా వేడి ఉంటూ, రాత్రిళ్లు వానలు పడుతున్నాయి. మరో అదృష్టమేంటంటే.. బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఉన్నాయి. వాటికి తోడు.. ఆగ్నేయ ఆసియా మొత్తం మేఘాలు ఉన్నాయి. అలాగే.. భూమధ్య రేఖ దగ్గర కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ అతి భారీ వర్షాలు కురిపించే అవకాశాలు ఉన్నాయి.అంటార్కిటికా నుంచి వస్తున్న సుడి గాలులు.. ఓ వారంలో.. భూ మధ్య రేఖను తాకే అవకాశాలు ఉన్నాయి. ఈ గాలులు కూడా తోడైతే.. ఇక కుండపోత వర్షాలకు అనుకూల వాతావరణం తయారైనట్లే. అందువల్ల ఈసారి వర్షాకాలంతో జాగ్రత్తగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటి నుంచి ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టుకోవాలి. గతేడాది విజయవాడలో కొంత భాగం మునిగిపోవడం చూశాం. ఈసారి అలా జరగకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితి ఉంది.ఈసారి నైరుతీ రుతుపవనాలు.. రైతులకు బాగా మేలు చేస్తాయి. ఖరీఫ్ సీజన్ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయి కాబట్టి.. రైతులకు మేలు చేస్తుంది. ఐతే.. ఒక సమస్య కూడా ఉంది. భూమధ్య రేఖ దగ్గర ఉన్న మేఘాలను బట్టి చూస్తే.. కుండపోత వర్షాలు కురిసేలా ఉన్నాయి. అలా కురిస్తే, రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటలు నీట మునిగే ప్రమాదం ఉంటుంది. దీనిపై అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. ఐఎండీ అంచనాల ప్రకారం.. ఈ సంవత్సరం నైరుతీ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి జూన్ మొదటి వారంలో ప్రవేశించే అవకాశం ఉంది. IMD అమరావతి శాస్త్రవేత్త ఎస్.కరుణ సాగర్ ప్రకారం, ఉత్తర కోస్తాంధ్రలో అధిక వర్షపాతం నమోదవుతుంది. గత సంవత్సరం రాష్ట్రంలో 21 శాతం అధిక వర్షపాతం నమోదైంది, ఈ సంవత్సరం కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని అంచనా. ఐతే.. గతేడాది వర్షాకాలం ప్రారంభంలో కొద్దిగా వర్షాలు కురిసి.. తిరిగి వర్షాకాలం చివర్లో భారీగా కురిశాయి. ఈసారి ప్రారంభం నుంచే భారీగా కురిసే అవకాశాలు ఉంటాయి. తెలంగాణలో జూన్ 12 నాటికి నైరుతీ రుతుపవనాలు చేరుకునే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షం కురిసే అవకాశం ఉందనీ, రైతులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపింది. ఐతే.. ఇప్పటికే తెలంగాణలో వాతావరణం వర్షాలకు అనుకూలంగా ఉంది. అందువల్ల అనుకున్నట్లే నైరుతీ అదే జోరు కొనసాగిస్తే, తెలంగాణలో కూడా కుండపోత వర్షాలు కురిసే ప్రమాదం ఉంటుంది. అంటే ఈ వర్షాలు కొందరికి కలిసొస్తాయి, కొందరికి కష్టాలు తెస్తాయి అనుకోవచ్చు. పైగా మధ్యప్రదేశ్‌లో అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఆ నీరు తెలంగాణకు వస్తే, తెలంగాణలో వరదలు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. అప్రమత్తంగా ఉండటమే మేలు. మొత్తంగా ఈ సంవత్సరం అధిక వేడిని తెచ్చే ఎల్‌నినో పరిస్థితులు లేవు. పైగా అంటార్కిటికా.. అనుకూల పరిస్థితులు కల్పించింది. అందువల్ల ఈసారి న్యూట్రల్ ENSO పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి కారణంగా ఈ సంవత్సరం మంచి వర్షాలు కురుస్తాయని అంచనా. ఈ వర్షాల వల్ల మన తెలుగు రాష్ట్రాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. చెరువులు, కుంటలు కూడా నిండుతాయి. నదులు ఉప్పొంగి ప్రవహించే పరిస్థితి రానుంది. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉందాం. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజులు పాటు ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువ అవుతాయని, రానున్న మూడు రోజులు ఎండలకు తీవ్రంగా ఉంటాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ వివరించారు. ఏపీ రాష్ట్రంలో రానున్న రెండు రోజులు భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు వెల్లడించారు. కొన్నిచోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల ఎండలు ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బుధవారం అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, వైఎస్సార్, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, కోనసీమ, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు.ఇక గురువారం అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, వైఎస్సార్, కర్నూలు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.అలాగే ఉష్ణోగ్రతలు 41-43°C మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. విజయనగరం-3, పార్వతీపురంమన్యం-8, తూర్పుగోదావరి-1 మండలాల్లో తీవ్రవడగాలులు (12), మరో 35 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అటు మంగళవారం తిరుపతి జిల్లా వెంకటగిరిలో 43.2°C, అల్లూరి సీతారామరాజు జిల్లా కొండాయిగూడెం 42.9°C, నెల్లూరు జిల్లా దగదర్తి, ప్రకాశం జిల్లా దరిమడుగులో 42.8°C, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఏలూరు జిల్లా రాజుపోతెపల్లె, పల్నాడు జిల్లా అమరావతిలో 42.7°C, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 42.4°C చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని 16 ప్రాంతాల్లో, పల్నాడు 10, ఏలూరు 8, ప్రకాశం 8, తిరుపతి 8 సహా ఇతర చోట్ల కలిపి 74 ప్రాంతాల్లో 41°C కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు వివరించారు. ఎండ తీవ్రంగా ఉండి బయటకు వెళ్ళేప్పుడు తలకు టోపీ, కర్చీఫ్ కట్టుకోవాలి, గొడుగు కూడా ఉపయోగించాలి. చెవుల్లోకి వేడి గాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

# భర్త అక్రమ సంబంధం భార్య పట్ల క్రూరత్వం కిందికి రాదు

## ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు

**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**




భర్తకు వివాహేతర సంబంధం ఉన్నంత మాత్రాన అది భార్య పట్ల క్రూరత్వంగానీ, ఆమె ఆత్మహత్యకు ప్రేరేపణగానీ కాబోదని ఢిల్లీ హైకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. మృతురాలిని ఉద్దేశపూర్వకంగా వేధించినట్లు లేదా హింసించినట్లు నిరూపించనంత వరకు దీనిని నేరంగా పరిగణించలేమని పేర్కొంది. వివాహం జరిగిన ఐదేళ్ల లోపే, 2024 మార్చి 18న అత్తవారింట్లో అనుమానాస్పద రీతిలో మరణించిన భార్య కేసులో, ఐపీసీ సెక్షన్లు 498%ూ% (క్రూరత్వం), 304-%దీ% (వరకట్న మరణం), 306 (ఆత్మహత్యకు ప్రేరేపణ) కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడైన భర్తకు ఈ సందర్భంగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కేసులో నిందితుడైన భర్తకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. ఇందుకు మద్దతుగా కొన్ని వీడియోలు, చాట్ రికార్డులను కూడా కోర్టు ముందుంచారు. అయితే, జస్టిస్ సంజీవ్ నరులా ధర్మాసనం ఈ వాదనలను పరిశీలించింది. "ఒకవేళ అలాంటి సంబంధం ఉందనుకున్నప్పటికీ, ఆ సంబంధాన్ని మృతురాలిని వేధించేలా లేదా హింసించేలా కొనసాగించినట్లు రుజువు చేస్తే తప్ప, కేవలం వివాహేతర సంబంధం ఉన్నంత మాత్రాన అది ఐపీసీ సెక్షన్ 498A కింద క్రూరత్వంగానీ, సెక్షన్ 306 కింద ఆత్మహత్యకు ప్రేరేపణగానీ కాదని చట్టం స్పష్టం చేస్తోంది" అని కోర్టు వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, వివాహేతర సంబంధం అనేది ఐపీసీ సెక్షన్ 304B (వరకట్న మరణం) కింద నిందితుడిని దోషిగా నిర్ధారించడానికి తగిన ఆధారం కాదని కోర్టు అభిప్రాయపడింది. వేధింపులు లేదా క్రూరత్వం అనేవి వరకట్న డిమాండ్లతో ముడిపడి ఉండాలని, లేదా మరణానికి కొంతకాలం ముందు జరిగిన నిరంతర మానసిక హింస అయి ఉండాలని స్పష్టం చేసింది. నిందితుడు మార్చి 2024 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడని, దర్యాప్తు పూర్తయి చార్జిషీట్ కూడా దాఖలు చేసినందున, ఇకపై అతడిని నిర్బంధంలో ఉంచడం వల్ల ప్రయోజనం లేదని కోర్టు పేర్కొంది. విచారణ కూడా సమీప భవిష్యత్తులో ముగిసే అవకాశం లేదని తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం గానీ, నిందితుడు పారిపోయే అవకాశం గానీ లేదని కోర్టు వ్యాఖ్యానించింది. బెయిల్ మంజూరు చేయడం అనేది శిక్షించడం లేదా నిరోధించడం కాదని, అది నిందితుడి హక్కు అని గుర్తు చేసింది. మృతురాలి కుటుంబ సభ్యులు మాత్రం, నిందితుడికి తన సహోద్యోగినితో వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయంపై ప్రశ్నించినందుకు ఆమెను శారీరకంగా హింసించాడని ఆరోపించారు. అంతేకాకుండా, తాను కొన్న కారు ఈఎంఐలను మృతురాలి కుటుంబం నుంచి చెల్లించాలని తరచూ ఒత్తిడి తెస్తూ, గృహహింసకు పాల్పడేవాడని కూడా వారు తెలిపారు. అయితే, మృతురాలు బతికున్నప్పుడు గానీ, ఆమె కుటుంబ సభ్యులు గానీ వరకట్న వేధింపులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని కోర్టు గమనించింది. ఈ అంశం, వరకట్న సంబంధిత వేధింపుల ఆరోపణల తక్షణతను, విశ్వసనీయతను ప్రాథమికంగా బలహీనపరుస్తోందని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో, రూ.50,000 వ్యక్తిగత పూచీకత్తుతో పాటు, అంతే మొత్తానికి ఇద్దరు హామీదారులు సమర్పించాలన్న షరతుపై నిందితుడిని విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది.

# 20 వరకు గోవిందప్ప బాలాజీకి రిమాండ్

- విజయవాడ ఎసిబి కోర్టు ఆదేశాలు
- సిట్ విచారణకు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి

**విజయవాడ,మే14( వెలుతురు):**

ఏపీ మద్యం కేసలో 33వ నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీకి విజయవాడ ఏసీబీ కోర్టు ఈనెల 20వరకు రిమాండ్ విధించింది. దీంతో గోవిందప్పను అధికారులు విజయవాడ జైలుకు తరలించారు. ఈ కేసులో అతడిని మైసూరులో గుర్తించి అరెస్ట్ చేసి బుదశారం కోర్టులో ప్రవేశ పెట్టారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన రూ.వేల కోట్ల ముడుపుల సొత్తును డొల్ల కంపెనీలకు మళ్లించి 'అంతిమ లబ్ధిదారు'కు చేర్చడంలో క్రియాశీలక పాత్ర పోషించిన భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీని సిట్ అరెస్టు చేసింది. ఈ కేసులో 33వ నిందితుడి (ఏ33)గా ఉన్న ఆయన మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితుడు. జగన్ సతీమణి భారతి తరఫున ఆర్థిక వ్యవహారాలన్నీ చూస్తుంటారు. నెల రోజులుగా పరారీలో ఉన్న గోవిందప్ప బాలాజీ కోసం మూడు రాష్ట్రాల్లో గాలించిన సిట్ బృందాలు.. కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లోని చామరాజనగర జిల్లా బీఆర్‌హిల్స్ అటవీ ప్రాంతంలో ఉన్నారని గుర్తించి అక్కడే మాటు- వేశాయి. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఎరకనగడ్డె కాలనీలోని ఓ వెల్‌నెస్ సెంటర్ బయట ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి. ఇదిలావుంటే మద్యం కుంభకోణం కేసులో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. వీరిద్దరూ ఈ కేసులో ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు విచారించారు. వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది.

# 6000 మంది ఉద్యోగులు తొలగింపు

- టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం
- 3 శాతం ఉద్యోగులను తొలగిస్తున్న సంస్థ




**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**
ఇటీవల గూగుల్ లేఆఫ్స్ తర్వాత ఇప్పుడు మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఉద్యోగులను తొలగించనుంది. 6000 మంది ఉద్యోగులు అంటే మొత్తం ఉద్యోగులలో దాదాపు 3 శాతం మందిని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది. ఇందులో అన్ని స్థాయిల ఉద్యోగులు ఉండనున్నారు. ఇది సంస్థపై విస్తృత ప్రభావం చూపుతుంది. గతంలో 2023లో మైక్రోసాఫ్ట్ 10,000 మంది ఉద్యోగులను తీసివేసింది. కంపెనీ చరిత్రలో అది అతిపెద్ద ఉద్యోగుల తొలగింపు కాగా, తాజాగా తీసుకుంటున్న నిర్ణయం మైక్రోసాఫ్ట్ చరిత్రలో 2వ అతిపెద్ద లేఆఫ్స్ అని చెప్పవచ్చు. కంపెనీ నుంచి తొలగింపునకు గురైన ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ సంస్థ రెండు ఛాయిస్‌లు ఇస్తుంది. ఫస్ట్ ఛాయిస్: ఉద్యోగుల సేవలు నిలిపివేసిన తర్వాత 60 రోజులపాటు జీతం ఇవ్వడం. ఆ ఉద్యోగులు బహుమతులు, బోనస్‌లు పొందదానికి అర్హులు. ఒక ప్రకటనలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధి సీఎన్‌బీసీతో మాట్లాడుతూ.. డైనమిక్ మార్కెట్‌లో సంస్థ విజయానికి అవసరమైన నిర్మాణాత్మక మార్పులను ఎప్పటికప్పుడూ మార్పులు చేస్తుంటామని తెలిపారు. పనితీరు ఆధారంగా తొలగించనున్న ఉద్యోగులకు మెరుగు పడేందుకు సంస్థ కొంత సమయం ఇవ్వనుంది. లేదా వారు 16 వారాల వేతనంతో గ్లోబల్ వాలంటరీ సెపరేషన్ అగ్రిమెంట్ సెలక్ట్ చేసుకోవచ్చు. గత సంవత్సరం జూన్ నాటికి మైక్రోసాఫ్ట్‌లో మొత్తం 2,28,000 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో వాషింగ్టన్‌లో 1985 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. అందుకే సంస్థ తన మొత్తం ఉద్యోగులలో 3 శాతం మందిని తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఖర్చుల నియంత్రణతో పాటు కృత్రిమ మేధస్సు (%ూ×%)లో భారీ పెట్టుబడిని పెట్టాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. ఖర్చుల తగ్గింపు, కొత్త టెక్నాలజీ కోసం పెట్టుబడులు మళ్లించాలన్న నిర్ణయాలతో మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగుల తొలగింపుపై నిర్ణయం తీసుకుంది. మైక్రోసాఫ్ట్ అన్ని నిర్వహణ నియంత్రణలను మరింత పెంచి, వ్యవస్థీకృత వర్క్ విధానం పాటించడంతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై ఫోకస్ చేస్తోంది. ఏఐపై భారీగా పెట్టుబడులతో కొత్త టెక్నాలజీ ఆవిష్కృతం చేసే దిశగా మైక్రోసాఫ్ట్ అడుగులు వేస్తోంది. కానీ మైక్రోసాఫ్ట్ నిర్ణయం కారణంగా కంపెనీ ఉద్యోగుల్లో 3 శాతం మంది ఉపాధి కోల్పోయి తీవ్ర సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

- వచ్చే నెలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల




**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**
దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. హెూంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. దాన్ని అక్కడ ఎంటర్ చేస్తే ఇ కేవైసీ ప్రక్రియ కంప్లీట్ అవుతుంది.

# జైల్లో అదనపు సౌకర్యాలు కల్పించండి

- గాలి జనార్ధన్ రెడ్డి పిటిషన్



**హైదరాబాద్, మే14 ( వెలుతురు):**
ఓబుళాపురం మైనింగ్ కుంభకోణం కేసులో చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న గాలి జనార్ధనరెడ్డి, తనకు జైలులో అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నాంపల్లి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం సీబీఐ కోర్టు గాలి జనార్ధనరెడ్డిని దోషిగా నిర్ధారించి ఏడేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. జైలులో ఇప్పటికే అందుతున్న వసతులకు తోడు, మరిన్ని వ్యక్తిగత, ఆరోగ్య సంబంధిత అదనపు సదుపాయాలు కావాలని గాలి జనార్ధనరెడ్డి అభ్యర్థించారు. ఇందుకోసం తన న్యాయవాదుల ద్వారా నాంపల్లిలోని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ కోర్టు రిజిస్ట్రీ వద్ద పరిశీలనలో ఉంది. త్వరలో విచారణకు స్వీకరించాలా అనే విషయంలో న్యాయమూర్తి నిర్ణయం తీసుకోనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ స్కాం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో గాలి జనార్ధనరెడ్డి, ఆయన సహచరులు అక్రమంగా ఖనిజ సంపదను తవ్వి వేల కోట్ల రూపాయల మేర అక్రమ ఆదాయాన్ని సంపాదించినట్లు సీబీఐ ఆధారాలు సేకరించింది. విచారణ అనంతరం కోర్టు ఆయనకు శిక్ష విధించింది.

# రైతులతో ఆడుకుంటున్న మిల్లర్లు

**మహబూబ్ నగర్, మే14 ( వెలుతురు):**
ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నప్పటికీ అధికారుల అలసత్వం రైతులకు శాపంగా మారు తోంది. ప్రాథమిక సహకార సంఘం, ఐకెపి, సివిల్ సప్లై, రెవెన్యూ శాఖల మధ్య కొరవడిన సమన్వయ లోపంతో వరి కొనుగోలు ఆలస్యం చేస్తూ చివరికి అకాల వర్షానికి ధా న్యం తడిసి అపారమైన నష్టాన్ని మిగులుస్తోంది. చెమటోడ్చి కుటుంబమంతా కష్టపడి పండించిన పంటను అమ్ముకునే దశలోనే అ ధికారులు అలసత్వంతో రెక్కల కష్టం పూర్తి గా వర్షార్పణమవుతుంది. అక్కడక్కడ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొనుగోలు కేం ద్రాలను సందర్శిస్తూ పలు సూచనలు సలహాలు ఇస్తూనే హెచ్చరికలు సైతం జారీ చేశా రు. అయినప్పటికీ జిల్లా కలెక్టర్ ను సైతం లెక్కచేయకుండా సరైన సమయంలో గన్ని బ్యాగులు, టార్పిలీన్ ల్ల కొరత, ధాన్యం తరలింపు లారీల కొరత మార్కెట్కు ధాన్యాన్ని తీసుకు వచ్చినప్పటికీ కొనుగోలు చేయడం లో అలసత్వం ఇలాంటి కారణాలవల్ల రైతు లు పండించిన ధాన్యం వర్షానికి తడిసి వర ద పాలవుతోంది. జిల్లాలోని 4 నియోజకవర్గాల వారీగా ఈ రభీ సీజన్ వరి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా మిల్లులకు తరలించేందుకు లారీల ఏర్పాటుకు టెండర్లను పిలి చారు. రాజకీయ పార్టీల నేతలు తెరవెనుక లారీల తరలింపు అంశంలో కమిషన్లకు కక్కు ర్తి పడి లారీ డ్రైవర్లతో లారీ ఓనర్ అసోసియేషన్ పేర్లతో రాజకీయం చేస్తూ సరైన సం ఖ్యలో లారీలను ఏర్పాటు చేయకపోవడం తో చివరికి రైతులు తీవ్రంగా నష్ట పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా కిందిస్థాయి అ ధికారుల అలసత్వం వెరిసి రైతులకు నష్టాన్ని తెచ్చి పెడుతోంది. అక్కడక్కడ కొ నుగోలు కేంద్రాలను సందర్శించే క్ర మంలోనూ ఫోటోలకు ఫోజులిస్తూ కంటి తు డుపుగా తనిఖీలు చేయడంతో చివరికి ఎక్కడ వేసినగొంగడి అక్కడే అన్న చందంగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు అక్కడే తిష్ట వేసి ఉన్నాయి. సోమవారం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, సివిల్ సప్లై ఐకెపి, పిఎసి ఎస్, వంటి శాఖలతో పాటు కిందిస్థాయి సి బ్బందితో కలిసి



రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వరి కొనుగోలు అలసత్వంపై ప్రత్యేక సమీక్ష జరిపారు. ధాన్యం సరఫరాకు ఏర్పా టు చేసే లారీల కొరత ఎందుకొస్తుందంటూ ప్రశ్నించారు. గన్ని బ్యాగులను కృత్రిమ కొరత సృష్టించడం ఏంటని నిలదీశారు. లారీలకు జిపిఎస్ ట్రా కింగ్ సిస్టం వెంటనే ఏర్పాటు చేయాలని ధాన్యం సరఫరా కో సం లారీలపై పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. అయి నా సంబంధిత అధికారు లు మాత్రం అలసత్వాన్ని వీడటం లేదు. తే మ, తాలు వంటి సాకులు చూపి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సైతం ఆయా రైస్ మిల్లర్లు అన్లోడింగ్ అనుమతించడం లేదని తద్వారా లారీలన్నీ ఆ యా రైస్ మిల్లర్ల వద్దే పడిగాపులు తప్పడం లేదని ఆయా లారీ కాంట్రాక్టర్లు చెప్తున్నారు. ఆయా రైస్ మిల్లర్లతో అధికారులు కుమ్మక్కై రైతులను ఇబ్బందులు పెడుతున్నా పట్టించుకోవడం లేద నే ఆరోపణలు పెరుగుతున్నాయి. కేవలం కొన్ని మి ల్లుల కు మాత్రమే ఎక్కువ శాతం దాన్యం కేటాయిస్తున్నారని దాని వెనక ఆంతర్యం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# తారకరాముడికే గులాబీ పగ్గాలు



**హైదరాబాద్, మే14 ( వెలుతురు):**
తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలలో భారత రాష్ట్ర సమితి ఒకటి. ఇది రెండు పర్యాయాలు తెలంగాణలో అధికారాన్ని చలాయించింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించారు.. తెలంగాణ ముఖ్యమంత్రిగా మాత్రమే కాదు.. భారత రాష్ట్ర సమితి కి అధ్యక్షుడిగా కేసీఆర్ కొనసాగారు. అధికారం పోయిన తర్వాత కూడా ఆయన అదే స్థానంలోనే ఉన్నారు. ఇక ఆయన కుమారుడు కేటీఆర్ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. పేరుకు కార్యనిర్వాహక అధ్యక్షుడైనా సరే.. ఇప్పటికీ పార్టీలో పెత్తనం మొత్తం కేటీఆర్ దే. కొన్ని విషయాలు మినహా.. అన్నింటిలోనూ కేటీఆర్ దే పెత్తనం సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల కాలంలో భారత రాష్ట్ర సమితి పగ్గాలు కేటీఆర్ కు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై భారత రాష్ట్ర సమితి కీలక నాయకుడు కూడా ఎస్ అనే సమాధానమే చెబుతున్నారు. అయితే కెసిఆర్ కేటీఆర్ ను ఎప్పుడు పార్టీ ప్రెసిడెంట్ చేస్తారు? అనే ప్రశ్నకు మాత్రం ఇంతవరకు సమాధానం లభించడం లేదు. కేటీఆర్ ఒకవేళ పార్టీ ప్రెసిడెంట్ అయితే.. హరీష్ రావు పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అయితే దీనిపై స్వయంగా హరీష్ రావే క్లారిటీ ఇచ్చారు. భారత రాష్ట్ర సమితిలో కేటీఆర్ కంటే సీనియర్ నాయకుడు హరీష్ రావు. కేటీఆర్ కంటే కూడా మొదటి నుంచి ఆయన ఉద్యమంలో ఉన్నారు. అయితే ఎప్పుడైతే కేటీఆర్ భారత రాష్ట్ర సమితిలో చేరారో.. అప్పట్నుంచి హరీష్ రావుకు సమాంతర నాయకుడిగా ఎదగడం మొదలుపెట్టారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కీలక శాఖలకు మంత్రిగారి పని చేశారు. ఒకరకంగా షాడో ముఖ్యమంత్రిగా ఉన్నారని ప్రచారం కూడా జరిగింది. అయితే అప్పట్లో అనేక సందర్భాల్లో పార్టీలో విభేదాలు చోటుచేసుకున్నాయని.. హరీష్ రావు వేరు కుంపటి పెడుతున్నారని ఆరోపణలు వినిపించాయి. అయితే దానిని హరీష్ రావు నిర్ద్వంద్వంగా కొట్టి పారేశారు. అయితే ఇప్పుడు మరోసారి హరీష్ రావు విలేకరులకు ముందుకు వచ్చి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.." కెసిఆర్ పార్టీ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఇబ్బంది లేదు. కేటీఆర్ ను అధ్యక్షుడిని చేస్తే నాకు వచ్చిన నష్టం లేదు. కెసిఆర్ మాటే నాకు శిరోధార్యం. పార్టీలో ఆయన ఎలాంటి పని చేయమన్నా నేను చేస్తాను. పార్టీలో విభేదాలు ఉన్నాయనేది అబద్ధం. ఇలాంటి ప్రచారం ఎప్పటినుంచో సాగుతోంది. ఇలాంటి ప్రచారాలను చూసుకుంటూనే అధికారంలోకి వచ్చాం. ఏకంగా రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించాం. ఇలాంటి వాటిని వినడం మాకు కొత్త కాదు. పార్టీ మొత్తానికి కెసిఆర్ బాస్. ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పని చేయడానికి నేను సిద్ధమని" హరీష్ రావు స్పష్టం చేశారు. మొత్తంగా ఆయన పార్టీలో విభేదాలు లేవని స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ జరగాల్సిన ప్రచారం జరుగుతూనే ఉంది.

# మెడికల్ కాలేజీలకు రేటింగ్

**హైదరబాద్, మే14 ( వెలుతురు):**
దేశంలోని మెడికల్ కాలేజీల ర్యాంకింగ్స్ కోసం ఇప్పటివరకు ప్రత్యేకంగా ఒక వ్యవస్థ అంటూ లేదు. కేంద్ర మానవవనరుల శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ర్యాం కింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) చేసే సర్వేనే ఇన్నాళ్లు దేశంలోని అన్ని విద్యాసంస్థలకు ప్రామాణిక రేటింగ్, ర్యాంకింగ్‌గా ఉంటూ వస్తోంది. అయితే ఇటీవల ఈ ర్యాంకింగ్ విధానంపైనా పలువురు పెదవివిరుస్తున్నారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాం కింగ్స్ అంత సమగ్రంగా ఉండటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పలు ప్రైవేట్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ విధానంపై సర్వే చేసే ప్రొఫెసర్లను మేనేజ్ చేస్తూ స్థాయి లేకపోయినా అత్యుత్తమ ర్యాంకింగ్స్ ఉన్నట్లుగా చూయించుకుంటున్నాయనే ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో ఓ ప్రముఖ ప్రైవేటు ఇంజినీరింగ్ యూనివర్సిటీ ఇదే పంథా అనుసరిస్తూ ర్యాంకింగ్స్ నిర్ధారించేందుకు వచ్చే ప్రొఫెసర్లకు లంచాలు ఇస్తూ సీబీఐకి దొరికిపోయిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ప్రైవేటు మెడికల్ కాలేజీలకు తప్పనిసరి కాదు..ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తప్పనిసరి అయినా ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఇందులో పాల్గొనాలనే నిబంధన లేదు. అందుకే ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ సిస్టంకు దూరంగా కూడా ఉంటున్నాయి. రాష్ట్రం నుంచి ఈ ర్యాంకింగ్ వ్యవస్థలోకి కేవలం 3 ప్రైవేటు మెడికల్ కాలేజీలు మాత్రమే పాల్గొనగా అందులో ఒక్క కాలే జీ కూడా టాప్ 100ర్యాంకింగ్స్‌లో లేదు. ఉస్మానియా మెడికల్ కాలేజీ మాత్రమే దేశంలో 48వ ర్యాంకులో నిలిచి సత్తాచాటింది. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్ మెడికల్ కాలేజీలకు సరిపోయే విధంగా లేవని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసీ) భావి స్తోంది. దీనికి తోడు కచ్చితంగా ప్రతీ మెడికల్ కాలేజీ కూడా తమ కాలేజీ ర్యాంకింగ్ విధానాన్ని అందరికీ తెలిపేందుకు ఈ సర్వేలో పాల్గొనాలనే నిబంధన ప్రవేశపెట్టడం ద్వారా మెరుగైన వైద్యవిద్యకు అవకా శం ఏర్పడుతుంది. థర్డ్ పార్టీ సర్వే వల్ల డొల్ల కాలేజీలను గురించి విద్యార్థులు తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. వైద్యవి ద్యను మరింత బలోపేతం చేసేందుకు, వైద్య విద్యార్థులు తమ ర్యాంకును బట్టి మరింత మెరుగైన కాలేజీని ఎంపిక చేసుకునేందుకుగాను అత్యుత్తమ ర్యాంకింగ్, రేటింగ్ ఇచ్చేందుకు గాను థర్డ్ పార్టీ విధానాన్ని అత్యంత కచ్చితత్వంతో అమలులోకి తీసుకొచ్చేందుకు ఎన్‌ఎంసీ నిర్ణయించింది. ఇందుకుగాను 11 ప్రమాణాలు, 78 నిబంధనలతో ర్యాంకింగ్ సిస్టం అభివృద్ధి చేసేం దుకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన గుర్తింపు, ర్యాంకింగ్, రేటింగ్స్ కోసం విధివిధానాలపై ప్రజాభిప్రాయాన్ని సైతం ఎన్‌ఎంసీ కోరుతోంది. ఎన్‌ఎంసీ, కర్రికులం అమలు, క్లినికల్ ఎక్స్‌పోజర్, క్లినికల్ ఫెసిలిటీస్, ఇంటర్న్‌షిప్, సౌకర్యాలు, మానవవనరులు, నీట్ యూజీ, పీజీ ఎంట్రన్స్‌లో విద్యార్థుల ర్యాంకింగ్స్, తదితర అంశాలను థర్డ్ పార్టీ బృందం సర్వే చేసి నిర్ధారించుకుంటుంది. సామర్థ్య ఆధారిత పాఠ్యాంశాల అమలును పరిశీలించి కళాశాలల్లో థియరీ, ప్రాక్టికల్ అనుభవాలను ఎలా సమన్వయం చేస్తున్నారో కూడా అంచనా వేస్తారు. ప్రీ క్లినికల్, పారా క్లినికల్, క్లినికల్ సబ్జెక్టుల మధ్య సమన్వయం ఎలా ఉందో కూడా ఈ థర్డ్ పార్టీ సర్వేలో తేలుతుంది.

కళాశాలల్లో పనిచేస్తున్న ఫ్యాకల్టీ రివై జ్డ్ బేసిక్ వర్క్‌షాప్ (ఆర్‌బీసీడబ్ల్యూ)లాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారో లేదో కూడా ఈ బృందం పరిశీలిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఎన్ని ఒప్పందాలు చేసుకు న్నారనే అంశాలకు వెయిటేజీ ఉంటుంది. ఓపీ హాజరు, మైనర్ సర్జరీలు, ల్యాబ్ టెస్టులు, రోజువారీ రోగుల రాక, ఎమర్జెన్సీ వైద్యసేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు, టీచింగ్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక పరికరాలు, తగినంత టీచింగ్ ఫ్యాకల్టీ, సిబ్బంది సేవలు ఉన్నాయో లేవో కూడా పరిగణలోకి తీసుకుంటారు. ఈ ముసాయిదాపై సలహాలు, సూచనలు, అభిప్రాయా లను 21రోజుల్లోగా ఆన్‌లైన్ ద్వారా పంపించాలని ఎన్‌ఎంసీ కోరుతోంది. మెడికల్ అసె స్‌మెంట్ బోర్డు (ఎంఏఆర్‌బీ), క్వాలిటీ కౌన్సి ల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) మధ్య ఇప్పటికే థర్డ్ పార్టీ రేటింగ్స్ వ్యవస్థ కోసం ఓ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 11 విభిన్న ప్ర మాణాలు, 92 నిబంధనలపై సర్వే నిర్వహించనున్నారు. వైద్య విద్య ప్రమా ణాలు మరింతగా పెంచాలని ఎన్‌ఎంసీ కో రుకుంటోంది. సరైన రేటింగ్స్ ఉండే కాలేజీలను విద్యార్థులు ఎంచుకునేందుకు అవకా శం లభిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు.

# బయటకు అఘోరి రాసలీలలు

**హైదరాబాద్, మే14 ( వెలుతురు):**
గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరి పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే తాంత్రిక పూజల పేరుతో ఓ మహిళ వద్ద నుంచి భారీగా డబ్బులు వసూలు చేసిన కేసులో జైలులో రిమాండ్‌లో ఉంది. అంతేకాక అఘోరి శ్రీవర్షిణి కన్నా ముందే తనను పెళ్లి చేసుకుందంటూ మొదటి భార్య రాధిక పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. పైగా ఇప్పటికి కూడా అఘోరి ఆడా.. మగా అనే అంశంపై క్లారిటీ రాలేదు. ఇదిలా ఉంటే ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న అఘోరిపై మరో కేసు నమోదయ్యింది. ఈసారి అత్యాచారం కేసు ఫైల్ కావడం గమనార్హం. ఈ కేసు కరీంగనర్ జిల్లా, కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. లేడీ అఘోరి రి తనకు బలవంతంగా తాళి కట్టిందని.. అంతేకాక తనపై అత్యాచారం ప్రయత్నం కూడా చేసిందంటూ ఓ యువతి కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సనాతన ధర్మం పేరుతో అఘోరి బాధితురాలితో పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత తనను ట్రాప్ చేసి.. ప్రేమించానని మాయ మాటలు చెప్పిందని బాధితురాలు ఆరోపించింది. అంతటితో ఆగక.. తనను బలవంతంగా కొండగట్టు తీసుకెళ్లి మెడలో తాళి కూడా కట్టిందని పోలీసులకు తెలిపింది. ఆపై తనపై అత్యాచారయత్నం చేసేందుకు ప్రయత్నం చేసిందని.. తన ప్రైవేట్ పార్ట్స్‌పై చేతులు వేసిందని బాధితురాలు ఆరోపించింది. అంతటితో ఆగకుండా తనను బెదిరించి రూ.3 లక్షల రూపాయలు తీసుకుందని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించింది. ఈ విషయాన్ని బయటపెడితే చంపేస్తానంటూ బెదిరించిందని పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అఘోరీపై 64(1), 87 318(4) 351(2) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్థిక మోసం కేసులో ఇప్పటికే పోలీసుల రిమాండ్‌లో ఉన్న అఘోరిని ఈ కేసుకు సంబంధించి కూడా విచారించే అవకాశముంది అంటున్నారుహైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ ఇటీవల అఘోరిపై మోకిలా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తాంత్రిక పూజల పేరుతో తన వద్ద రూ.9.5 లక్షలు తీసుకొని మోసం చేసినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. దీంతో రంగంలోకి దిగిన మోకీలా పోలీసులు.. అఘోరిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతోంది. మరోవైపు అఘోరికి మ్మొదటి భార్య తానేనంటూ రాధిక అనే మహిళ ఇటీవల మీడియా ముందుకు వచ్చింది. ఇదిలా ఉంటూ.. అఘోరీ.. శ్రీవర్షిణి అనే యువతిని సైతం పెళ్లి చేసుకుంది. అఘోరి లీలలు ఒక్కోటి వెలుగు చూస్తున్నాయి. ఇంకెంతమంది బాధితులు బయటకు వస్తారో చూడాలి మరి అంటున్నారు జనాలు.

cinema

# క్రికెటర్ తో ప్రేమలో తమన్నా!!

తమన్నా గురించి సౌత్ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక పేరు సంపాదించుకుంది. ఈ క్రమంలో గతంలో ఈ హీరోయిన్ గురించి వైరల్ అయిన ఒక వార్త ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సౌత్ ఇండియాలో అన్ని భాషల్లో నటించింది హీరోయిన్ తమన్నా. ఇక సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా తనకంటూ మంచి పేరు సంపాదించుకుంది. ముఖ్యంగా తమిళ, తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది ఈ హీరోయిన్. ప్రస్తుతం సినిమాలతోనే కాకుండా డిజిటల్ శ్రీను ఏరియాలో కూడా వెబ్ సిరీస్ తో తన హవా కొనసాగిస్తుంది%ొ%ఇక తమన్నా గత కొద్దిరోజులు నుంచి విజయవర్మతో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తమ ప్రేమని అధికారికంగా వెల్లడించడమే కాకుండా ఎన్నో ఈవెంట్స్ లో కలిసి కనిపించి మీడియా ముందర హల్చల్ చేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ కొద్దిరోజుల నుంచి మాత్రం వీరిద్దరూ బ్రేకప్ అయ్యారు అనే వార్త తెగ వైరల్ అవుతుంది. అయితే తమన్నా గురించి రూమర్స్ కొత్తేమీ కాదు. గతంలో కూడా ఒక పెద్ద రూమర్ తెగ వైరల్ అయింది. అదేమిటి అంటే స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. తమన్నా అప్పట్లో ప్రేమించుకున్నారు అని తెగ వినిపించింది. అయితే వీరిద్దరూ కూడా ఈ విషయం గురించి ఎప్పుడూ అధికారికంగా వెల్లడించలేదు. ఇక ఆ తరువాత కొన్ని విభేదాలు వల్ల విరిపోయారని అప్పుడే విరాట్ కోహ్లీ అనుష్క శర్మతో ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నారు అన్న వార్తలు వచ్చాయి.. టిల్లో నిజం ఎంతుందో తెలియదు కానీ ఈ మధ్య విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సమయంలో.. ఈ రూమర్ కూడా మరోసారి వినిపిస్తోంది.






## యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్

# 'వర్జిన్ బాయ్స్'

ఫ్యామిలీతో చూసే సినిమాలు కొన్ని ఉంటే... స్నేహితులతో కలిసి చూసే ఫిలిమ్స్ కొన్ని ఉంటాయి. యూత్ చూసే మూవీస్ కొన్ని ఉంటాయి. 'వర్జిన్ బాయ్స్' అయితే యూత్ చూసే సినిమా అని చెప్పాలి. గీతానంద్, మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'వర్జిన్ బాయ్స్'. ఇందులో శ్రీహాన్, రోనీత్, జెన్నిఫర్, అన్షులా, సుజిత్ కుమార్, అభిలాష్ ఇతర ప్రధాన తారాగణం. ఇదొక యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ. ఈ సినిమాకు దయానంద్ దర్శకత్వం వహించారు. రాజ్ గురు ఫిల్మ్స్ పతాకం మీద రాజా దరపునేని ప్రొడ్యూస్ చేశారు. ఈ మూవీ టీజర్ తాజాగా రిలీజ్ అయ్యింది. అవుట్ అండ్ అవుట్ యూత్ ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా 'వర్జిన్ బాయ్స్'ను తీసినట్టు టీజర్ చూస్తుంటే అర్థం అవుతోంది. రొమాన్స్ అండ్ అడల్ట్ కామెడీని గట్టిగా దట్టించారు. స్మరణ్ సాయి సంగీతం టీజర్‌లో జోష్ పెంచగా... వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఎనర్జిటిక్‌గా కనిపిస్తోంది. గీతానంద్, మిత్రా శర్మ మధ్య కెమిస్ట్రీ యూత్ ఆడియన్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. మోడ్రన్, న్యూ ఏజ్ కాలేజీ లైఫ్ - యూత్ లైఫ్ స్టైల్ చూపించే సినిమా అని అర్థం అవుతోంది. 'బిగ్ బాస్' ఫేమ్ శ్రీహాన్ క్యారెక్టర్ - కామెడీ టైమింగ్ జనాలకు నచ్చేలా ఉంది. వేసవిలో 'వర్జిన్ బాయ్స్'ను థియేటర్లలోకి తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'వర్జిన్ బాయ్స్' నిర్మాత రాజా దరపునేని మాట్లాడుతూ... "యూత్ అందరికీ కనెక్ట్ అయ్యేలా మా సినిమాను తీర్చిదిద్దాం. గతంలో వచ్చిన యూత్ ఫుల్ సినిమాలకు భిన్నంగా కొత్త కథతో ఈ సినిమా తీశాం. రొటీన్ మూవీ అన్నట్టు కాకుండా మిగతా సినిమాలకు భిన్నంగా ఉంటుందీ సినిమా" అని చెప్పారు.

# కేన్స్ 2025లో ఊర్వశి రౌతేలా క్యాట్‌వాక్


78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రతీసారి లాగే, ఈసారి కూడా బాలీవుడ్ బ్యూటీ, డాకు మహారాజ్ ఫేమ్ ఊర్వశి రౌతేలా రెడ్ కార్పెట్‌పై తనదైన స్టైల్‌లో మెరిసింది. బోల్డ్ ఫ్యాషన్ ఛాయిస్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ ముద్దుగుమ్మ, ఈసారి రంగురంగుల డ్రెస్సులో, మిలమిల మెరిసే చిలుక ఆకారంలో ఉన్న క్లచ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కొందరు ఆమె లుక్‌కి ఫిదా అయితే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో సరదాగా ట్రోల్స్ వేస్తూ రచ్చ చేశారు. దీంతో మిక్స్‌డ్ రెస్పాన్సెస్ వచ్చాయి. ఊర్వశి రంగురంగుల ఫిష్‌టైల్ గౌనులో దర్శనమిచ్చింది. ఈ స్ట్రాప్‌లెస్ డ్రెస్సులో రెడ్, బ్లూ, యెల్లో కలర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీనికి తోడు పొడవాటి ట్రైల్ (పొడవాటి తోక లాంటిది) ఈ ముద్దుగుమ్మ లుక్‌కి మరింత డ్రామాటిక్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా మ్యాచింగ్ కిరీటం, పెద్ద చెవిపోగులు, బోల్డ్ ఐ మేకప్‌తో అదరగొట్టింది. ఈ మొత్తం గెటప్, కేన్స్‌లో ఈ ఐటమ్ బాంబ్ "ఔట్ -ఆఫ్-ది-బాక్స్" స్టైల్‌ని కళ్లకు కట్టింది. కానీ, అందరి కళ్లూ ఆమె చేతిలో ఉన్న స్పెషల్ యాక్సెసరీ మీదే పడ్డాయి. అదే చిలుక ఆకారంలో క్రిస్టల్స్‌తో పొదిగిన క్లచ్‌ఈ క్లచ్‌ను ప్రముఖ లగ్జరీ డిజైనర్ జుడిత్ లీబర్ తయారుచేశారు. దీని ఖరీదు సుమారు 5,495 డాలర్లు (అంటే మన కరెన్సీలో దాదాపు రూ.4,68,000). చిలుక ఆకారంలో, మొత్తం క్రిస్టల్స్‌తో తళతళలాడుతున్న ఈ బ్యాగ్ క్షణాల్లో అందరి దృష్టినీ లాగేసింది. ఊర్వశి కూడా ఫొటోగ్రాఫర్లకు పోజులిస్తూ ఆ విచిత్రమైన క్లచ్‌కి ముద్దు పెడుతూ రెడ్ కార్పెట్ మీద మరింత హడావిడి చేసింది. ప్రముఖ ఫ్యాషన్ వాచ్‌డాగ్ 'డైట్ సబ్యా' ఈ లగ్జరీ యాక్సెసరీ గురించి పోస్ట్ చేసి, దాని ధరను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఊర్వశి తన కేన్స్ ఎంట్రీ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే, కామెంట్ల వర్షం కురిసింది. ఆ వీడియోలో ఆమె లగ్జరీ కారు దిగి, తన ప్యారట్ క్లచ్‌ను గర్వంగా పట్టుకుని రెడ్ కార్పెట్ వైపు నడుస్తూ కనిపించింది. ఫ్యాన్స్ ఈ భామ బోల్డ్ లుక్‌ని మెచ్చుకుంటే, నెటిజన్లు మాత్రం సెటైర్లతో ఒక ఆట ఆడుకున్నారు. "తెల్లవారుజామున 3 గంటలకు పోస్ట్ చేసిన మొదటి భారతీయ నటి" అని ఒకరు, "విదేశంలో కారు దిగిన మొదటి భారతీయ మహిళ" అని మరొకరు చమత్కరించారు. ఐశ్వర్య రాయ్ బచ్చన్ 2018 కేన్స్ లుక్‌తో కూడా కొందరు పోల్చారు. ఈ వాల్తేరు వీరయ్య నటి గతంలో చాలాసార్లు కేన్స్ ఫెస్టివల్‌కి హాజరైంది. ప్రతీసారి



ఆమె వేసుకునే డ్రెస్సులు, ఎంచుకునే ఫ్యాషన్ చర్చనీయాంశంగా మారుతాయి. పొగడ్తలు వచ్చినా, ట్రోల్స్ వచ్చినా... ఈ స్కందా నటి మాత్రం ట్రెండింగ్‌లో ఉండటం ఖాయం.

# భారీ హిట్ దిశగా సింగిల్

చిన్న సినిమాగా వచ్చి సంచలన విజయం సాధించింది సింగిల్. కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు హీరోగా కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కార్తీక్ రాజు దర్శకత్వం వహించగా.. గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ పతాకాలపై విద్య కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరిలు సంయుక్తంగా సింగిల్ చిత్రాన్ని నిర్మించారు. వెన్నెల కిశోర్, వీటీవీ గణేష్, కల్పలత తదితరులు ఇతర కీలకపాత్రలు పోషించారు. సింగిల్ సినిమా బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? ఐదు రోజుల్లో ఈ సినిమా ఎన్ని కోట్లు వసూలు చేసింది ? అనే వివరాల్లోకి వెళితే.. సింగిల్ చిత్రాన్ని సుమారుగా 15 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందించగా, ఈ సినిమాకు దాదాపు 7 కోట్ల రూపాయలు జరిగినట్లుగా ఫిలింనగర్ వర్గాలు తెలిపాయి. సింగిల్ చిత్రం లాభాల్లోకి రావాలంటే రూ.8 కోట్ల షేర్.. రూ.16 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ పండితులు విలువ కట్టారు. మే 9న సుమారుగా తెలుగు రాష్ట్రాల్లో 400 స్క్రీన్లలో, ప్రపంచవ్యాప్తంగా 700 స్క్రీన్లలో సింగిల్ సినిమాను రిలీజ్ చేశారు. సింగిల్ మూవీకి తొలి రోజు ఇండియాలో రూ.2.5 కోట్ల ఓపెనింగ్స్ రాగా.. ప్రపంచవ్యాప్తంగా రూ.4.15 కోట్ల వసూళ్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. హీరో శ్రీవిష్ణు కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్స్ రాబట్టిన సినిమాగా సింగిల్ నిలిచింది. ఆ తర్వాత రెండో రోజు రూ.3.5 కోట్ల నెట్, మూడో రోజు రూ.3.55 కోట్ల నెట్, నాలుగో రోజు రూ.1.7 కోట్ల చొప్పున నాలుగు రోజుల్లో సింగిల్ మూవీ రూ.11 కోట్ల నికర వసూళ్లు సాధించింది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన సింగిల్ మూవీకి యువత బ్రహ్మరథం పడుతున్నారు. శ్రీవిష్ణు - వెన్నెల కిషోర్ కామెడీతో థియేటర్‌లో ప్రేక్షకులు పడిపడి నవ్వుకుంటున్నారు. ఐదో రోజైన మంగళవారం సింగిల్ మూవీకి 24.34 శాతం థియేట్రికల్ ఆక్యుపెన్సీ నమోదైనట్లు సాక్‌నిల్క్ తెలిపింది. ఐదో రోజు హైదరాబాద్‌లో 328, బెంగళూరులో 155, విజయవాడలో 99, విశాఖలో 119 షోలు పడినట్లు వెల్లడించింది. మంగళవారం సింగిల్ మూవీ ఇండియాలో నికరంగా రూ.1.33 కోట్లు రాబట్టింది. తద్వారా ఐదు రోజుల వరకు ఇండియా వైడ్ రూ.12.58 కోట్ల నెట్, రూ.13.72 కోట్ల గ్రాస్ వసూళ్లు అందుకుంది శ్రీవిష్ణు సినిమా. ఇండియాలో గ్రాస్ ం ఓవర్సీస్‌లో వచ్చిన 3.42 కోట్ల రూపాయల కలెక్షన్స్‌తో కలిపి సింగిల్ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.17 కోట్లు వసూలు చేసింది. దీంతో వారం తిరిగేసరికి శ్రీవిష్ణు సినిమా లాభాల్లోకి చేరుకున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సింగిల్ మూవీకి దక్కుతున్న ఆదరణ దృష్ట్యా చిత్ర యూనిట్ థియేటర్ల సంఖ్యను మరింత పెంచుతోంది.




# ఓటీటీలోకి హిట్ 3..

యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. వాల్‌పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై ప్రశాంతి త్రిపిర్నేని, నానిలు ఈ చిత్రాన్ని నిర్మించారు. రివిలీజ్‌కి ముందే టీజర్స్, పోస్టర్లు, ట్రైలర్ ద్వారా భారీ అంచనాలు ఏర్పడిన ఈ సినిమా, మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. విడుదలైన తొలి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్‌తో దూసుకెళ్తున్న ఈ మూవీ, బాక్సాఫీస్ వద్ద 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. కొంతమంది విమర్శకులు సినిమాలో రక్తపాతం, హింస అధికంగా ఉన్నట్లు వ్యాఖ్యానించినప్పటికీ, నాని క్రేజ్ వల్ల ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్నారు. ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది. ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్-3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది. శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా, సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. అదేవిధంగా, కొంతమంది స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించారు. త్వరలోనే హిట్-3 ఓటీటీ రిలీజ్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

# వైసీపీకి మరో బిగ్ షాక్..!

● మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ రాజీనామా



**రాయచోటి, మే14 ( వెలుతురు):**
వైఎస్ఆర్ సీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏపీలో ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు ఇదివరకే పార్టీని వీడారు. తాజాగా వైసీపీకి మరో ఎమ్మెల్సీ రాజీనామా చేశారు. ఏపీ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం వైఎస్ఆర్సిపి కి రాజీనామా చేశారు. మరోవైపు ఎమ్మెల్సీ పదవికి సైతం ఆమె రాజీనామా చేశారు, ఈ మేరకు మండలి చైర్మన్ కు లేఖ సైతం రాశారు. వ్యక్తిగత సిబ్బంది ద్వారా తన రాజీనామా లేఖను మండలి చైర్మన్ కు ఆమె పంపినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో 2020 జూలైలో ఎమ్మెల్సీగా జాతీయ ప్రాణం ను గవర్నర్ నామినేట్ చేశారని తెలిసింది. రాయలసీమలోని అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన జకియాఖానం గత కొంతకాలం నుంచి వైసీపీలో అసంతృప్తిగా ఉన్నారు. ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. తాజాగా జకియా ఖానం సైతం రిజైన్ చేయడంతో రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీల సంఖ్య ఆరుకు చేరింది.

# టర్కీ మార్బుల్స్ దిగుమతి నిలిపివేత

**న్యూఢిల్లీ, మే14 ( వెలుతురు):**




భారత-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో, పాకిస్థాన్‌కు మద్దతుగా నిలుస్తున్న టర్కీకి వాణిజ్యపరంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పుణేలోని వ్యాపార వర్గాలు టర్కీ నుంచి యాపిల్స్ దిగుమతులను నిలిపివేయగా... అదే కోవలో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ మార్బుల్ వ్యాపారులు టర్కీ నుంచి మార్బుల్ దిగుమతులను పూర్తిగా నిలిపివేయాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ చర్య ద్వారా భారత ప్రభుత్వానికి తమ సంఘీభావాన్ని ప్రకటించడంతో పాటు, దేశీయ మార్బుల్ పరిశ్రమకు ఊతమివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆసియాలోనే అతిపెద్ద మార్బుల్ ఎగుమతి కేంద్రంగా పేరుగాంచిన ఉదయ్‌పూర్‌లో, మార్బుల్ ప్రాసెసర్స్ కమిటీ ఈ మేరకు కీలక తీర్మానం చేసింది. కమిటీ అధ్యక్షుడు కపిల్ సురానా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, "పాకిస్థాన్‌కు టర్కీ అందిస్తున్న మద్దతును నిరసిస్తూ, మా కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా టర్కీతో వ్యాపార సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించారు" అని తెలిపారు. భారతదేశానికి దిగుమతి అయ్యే మొత్తం మార్బుల్‌లో దాదాపు 70 శాతం టర్కీ నుంచే వస్తుందని ఆయన గుర్తుచేశారు. ఈ నిర్ణయం కేవలం ఉదయ్‌పూర్‌కే పరిమితం కాకూడదని సురానా ఆకాంక్షించారు. "దేశంలోని అన్ని మార్బుల్ సంఘాలు టర్కీతో వాణిజ్యాన్ని నిలిపివేస్తే, అది ప్రపంచానికి ఒక బలమైన సందేశాన్ని పంపుతుంది. భారత ప్రభుత్వం ఒంటరి కాదని, దేశంలోని పరిశ్రమలు మరియు యావత్ భారతీయులు ప్రభుత్వానికి అండగా నిలుస్తారని స్పష్టమవుతుంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. టర్కీతో వాణిజ్యం నిలిచిపోవడం వల్ల భారతీయ మార్బుల్‌కు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని, తద్వారా దేశీయ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని కపిల్ సురానా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ 'బాయ్‌కాట్ టర్కీ' పిలుపు ఇతర రంగాలకు కూడా విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్య టర్కీ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపడంతో పాటు, అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌కు మద్దతిచ్చే దేశాలకు ఒక హెచ్చరికగా నిలుస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ను కలిసి మద్దతుగా నిలిచారు. అంతేకాదు, ఓ సైనిక రవాణా విమానం నిండా డ్రోన్లను పాక్ కు అందించినట్టు కథనాలు వచ్చాయి. భారత్ కూల్చిన డ్రోన్లలో టర్కీ తయారీ అసిస్ గార్డ్ సోంగర్ డ్రోన్ల శకలాలు కనిపించడం పాక్ కు టర్కీ సైనిక సాయం నిజమేనని నిర్ధారిస్తోంది. ఈ పరిణామం టర్కీ పట్ల భారత్ లో తీవ్ర వ్యతిరేకతను రాజేస్తోంది.

# నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకి కాస్మోటిక్ ఛార్జీలు !


● తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




**హైదరాబాద్, మే14 ( వెలుతురు):**
తెలంగాణలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి దేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ( చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పెట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ రామకృష్ణారావు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి ఎ వర్షిణి, సెర్ప్ సీఈఓ దివ్య, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఈ శ్రీధర్ పాల్గొన్నారు.

## ఢిల్లీ బీజేపీ సర్కారు పీవీ విగ్రహానికి అనుమతివ్వడంపై

# రాజకీయ చర్చ ఎందుకు?



**న్యూ ఢిల్లీ, మే14 ( వెలుతురు) :**
దేశ రాజధాని ఢిల్లీలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే పీవీ విగ్రహం ఏర్పాటుకు లైన్ క్లియర్ కావడం చర్చనీయాంశంగా మారింది. జూన్ 28న పీవీ జయంతి. ఈలోగా తెలంగాణ భవన్ వద్ద పీవీ విగ్రహం ఏర్పాటుకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతి ఇచ్చింది. అయితే, విగ్రహ ఏర్పాటుపై ఇప్పటివరకు తమకు ఎలాంటి సమాచారం లేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది.

**ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ ఏం చెప్పిందంటే..**

మార్చి 27వ తేదీన ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ సమావేశం జరిగింది. ఇందులో 'అదనపు వివరాలు' కింద న్యూదిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్డీఎంసీ) పంపించిన ఆన్‌లైన్ దరఖాస్తుపై కమిషన్ చర్చించినట్లుగా మినిట్స్ లో ఉంది. ఇందులో పీవీ నరసింహారావు విగ్రహం తెలంగాణ భవన్ వద్ద ఏర్పాటు చేసేందుకు అనుమతించింది కమిషన్. చుట్టూ ఉన్న పచ్చదనం, ఫుట్‌పాత్‌లకు ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేసింది. 'రాత్రిళ్లు కూడా విగ్రహం స్పష్టంగా కనిపించేలా లైటింగ్ ఉండాలి. కాంతి కాలుష్యం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి' అని సమావేశం మినిట్స్ లో పేర్కొంది. ఢిల్లీలో పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు 2024 ఏప్రిల్ 24న న్యూ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకుంది. 'ఏపీ భవన్ లేదా తెలంగాణ భవన్ వద్ద కాంస్య విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి' అని కోరింది.

**అప్పట్లో 'టంగుటూరి' విగ్రహాన్ని ఆవిష్కరించిన పీవీ**

ఇప్పటికే ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం ఉంది. ఇది ఏపీ భవన్ (కాంపౌండ్ వాల్) బయట ఫుట్‌పాత్ పక్కన ఉంది. టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేశారు. ప్రకాశం పంతులు విగ్రహాన్ని 1992 నవంబరు 8న అప్పుడు ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు ఆవిష్కరించారు. తాజాగా పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతించగా, కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉంటుందని తెలంగాణ ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పారు. 'పీవీ విగ్రహం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ది కాదు. దీనిపై పాలకమండలి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది' అని కార్పొరేషన్ చైర్ పర్సన్ కేశవ్ చంద్ర చెప్పినట్లుగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రాసింది. 'పీవీ విగ్రహం ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వానికి ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం లేదు' అని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి చెప్పారు. ఒకవేళ ప్రకాశం పంతులు విగ్రహం వద్ద పెట్టుకుంటే, అది ఏపీ లేదా తెలంగాణ భవన్ పరిధిలోకి రాదని చెప్పారాయన. ఢిల్లీ ఆర్ట్ కమిషన్ పీవీ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతో, తెలంగాణ ప్రభుత్వం తరఫున విగ్రహం పెడతామంటే స్వాగతిస్తామని పీవీ నరసింహారావు మనవడు ఎన్వీ సుభాష్ చెప్పారు. ఢిల్లీలో పీవీ విగ్రహం ఏర్పాటుకు 2005 నుంచి ప్రతిపాదిస్తూ వచ్చినట్లు ఎన్వీ సుభాష్ చెప్పారు. 'యూపీఏ ప్రభుత్వంలో అనుమతులు రాలేదు. పీవీకి భారతరత్న ఇచ్చాక మా కుటుంబం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైంది. ఆ సందర్భంలో కూడా పీవీ విగ్రహం ఏర్పాటు అంశం చర్చకు వచ్చింది' అని బీబీసీతో చెప్పారు ఎన్వీ సుభాష్.

**నిరుడు భారతరత్నకు, ఇప్పుడు విగ్రహానికి అనుమతి**

మొదటి నుంచి గాంధీ కుటుంబానికి విధేయుడిగా పీవీకీ గుర్తింపు ఉంది. 2004డిసెంబరులో గార్డియన్ పత్రిక దీనికి ఒక ఉదాహరణను తన కథనంలో పేర్కొంది. '1984లో ఇందిరా గాంధీ హత్య జరిగినప్పుడు ఆయన కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉన్నారు. సాంకేతికంగా చూస్తే భద్రత వైఫల్యానికి బాధ్యులయ్యేవారు. కానీ, తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ.. ఆయన్ను రక్షణ మంత్రిగా కేబినెట్ లోకి తీసుకున్నారు' అని గార్డియన్ పత్రిక కథనంలో పేర్కొంది. పీవీ మరణించినప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని యూపీఏ సంకీర్ణ కూటమి కేంద్రంలో అధికారంలో ఉంది. నాటి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది. ప్రధానిగా పని చేసిన పీవీకి దిల్లీలో అంత్యక్రియలు నిర్వహించకుండా హైదరాబాద్ తరలించడం, భౌతిక కాయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి అనుమతించకపోవడం, దిల్లీలో స్మారకం ఏర్పాటుచేయకపోవడంపైన అప్పట్లో విమర్శలు వచ్చాయి. సోనియాగాంధీకి, పీవీ నరసింహారావుతో సరైన సంబంధాలు ఉండేవి కావని, ఒకరి పట్ల మరొకరు అనుమానంతోనే ఉండేవారని కాంగ్రెస్ సీనియర్ నేత మార్గరెట్ అల్వా స్వీయ చరిత్రలో ప్రస్తావించారు. పీవీ ప్రభుత్వంలో ఆమె సిబ్బంది వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. 'కరేజ్ అండ్ కమిట్‌మెంట్' పేరుతో ఆమె రాసుకున్న ఆత్మకథలో సోనియా, పీవీలకు సంబంధించిన ఆసక్తికర అంశాలను వెల్లడించారు. '1992లో బోఫోర్స్ కేసులో పోలీసు ఫిర్యాదును కొట్టివేస్తూ దిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. ఆ ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేయాలని పీవీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబ్రీ మసీదు ఘటన తర్వాత ఇద్దరి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది' అని ఆ పుసక్తంలో మార్గరెట్ అల్వా పేర్కొన్నారు.

**కాంగ్రెస్ వైఖరి ఏంటి?**

2024 ఫిబ్రవరిలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించింది. పీవీ శత జయంతి ఉత్సవాలను తెలంగాణలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించింది. నెక్లెస్ రోడ్డులో పీవీ విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు నె÷-లకెస్ రోడ్డు పేరును 'పీవీ నరసింహారావు మార్గ్' అని పేరు మార్చింది. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. గాంధీల కుటుంబంతో పీవీకి సత్సంబంధాలు లేవన్న వాదనలు ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటు విషయంలో ఎలా వ్యవహరిస్తోందో చూడాల్సి ఉంది. 'పీవీ తెలంగాణకు చెందిన వ్యక్తి. ఆయన విగ్రహం దిల్లీలో పెట్టాలనుకుంటే పెట్టుకోవచ్చు' అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు . అయితే, పీవీ విగ్రహం తెలంగాణ భవన్ వద్ద ఏర్పాటు చేసేందుకు దిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతించినా, విగ్రహ ఏర్పాటుకు స్థలం ఎక్కడనే విషయంపై స్పష్టత లేదు. ఆంధ్రప్రదేశ్ భవన్ ఉన్న ప్రాంతాన్ని విభజించి.. ఏపీ, తెలంగాణకు విడిగా భవనాలు నిర్మించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్రకాశం పంతులు విగ్రహం పక్కన ఏర్పాటు చేస్తారా, మరో ప్రదేశం గుర్తిస్తారా, మరొకచోటైతే అది ఏపీ భవన్ నిర్మించే వైపు వస్తుందా లేదా తెలంగాణ భవన్ వైపు ఉంటుందా..అనే విషయంపైనా స్పష్టత రావాల్సి ఉంది.

# బేగంపేట పైవంతెనకు త్వరలో మరమ్మతులు

● రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టనున్న బల్దియా

**హైదరాబాద్, మే14 ( వెలుతురు):**



బేగంపేట పైవంతెనకు మంచి రోజులు రాబోతున్నాయి. వాహనదారులు బయటికి వెళ్లే సమయంలో ట్రాఫిక్? ఎక్కువగా ఉండడం అలాగే అక్కడి రోడ్లు బాగోలేకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ జరిగే ప్రమాదాలను తగ్గించేందుకు రూ. 14. 6 కోట్లతో మరమ్మతులు చేపట్టాలని బల్దియా నిర్ణయించింది. బేగంపేట పైవంతెన నిర్మించేందుకు పనులు మొదలు పెట్టాలని, దీంతో ప్రాజెక్టుల విభాగం టెండరు నోటిఫికేషన్ విడుదల చేశారు. కంటోన్మెంట్‌లోని ఆర్. కె. పురం ఆర్వోబీ మరమ్మతులకూ టెండరు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పైవంతెన పనులను ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలనుకుంటోంది. పనుల సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేసి ట్రాఫిక్?కి ఎలాంటి ఇబ్బందులు రాకుండా దారి మళ్లింపు చేపట్టాల్సి ఉంది. బేగంపేట రైల్వేస్టేషన్ వద్ద 1980లో పైవంతెనకు అప్పటి సీఎం టి. అంజయ్య శంకుస్థాపన చేశారు. మూడేళ్లకు పూర్తయింది. సికింద్రాబాద్, బేగంపేట మధ్య రాకపోకలకు అడ్డంకి తొలగినా రోజురోజుకూ రద్దీ పెరిగిపోయింది. దీంతో కొన్నేళ్లకు పాత సీఎం క్యాంపు కార్యాలయం నుంచి ఆర్వోబీని అనుసంధానం చేస్తూ మరో వంతెనను నిర్మించారు. 40 ఏళ్ల కిందటి పిల్లర్ల మధ్య స్లాబుల అంచులు దెబ్బతిన్నాయి. స్లాబుల మధ్య ఎక్కువ దూరం పెరగడం, పిల్లర్లపై బేరింగులు బాగా దెబ్బతినడంతో ప్రమాదకరంగా మారింది. సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనాలు తరచూ అదుపుతప్పి పడిపోతున్నాయి. బేగంపేట వైపు వచ్చే వాహనాలు విభాగినిని ఢీకొంటున్నాయి. బేరింగులను మార్చి స్లాబులు, గడ్డర్లను చక్కదిద్దుతామని, ఇంజక్షన్ విధానంలో ఫైన్ సిమెంట్‌ను దెబ్బతిన్న కాంక్రీటు దిమ్మెల్లోకి జొప్పించి మైక్రో కాంక్రీటింగ్‌తో పగుళ్లను త్వరలో పూర్తి చేస్తామని ఇంజినీర్లు తెలిపారు. బేగంపేట ఆర్వోబీ కింద రెండు నిరాశ్రయుల కేంద్రాలున్నాయి. దాదాపు 200 మంది వాటిలో ఆశ్రయం పొందుతున్నారు. కొంతమందిని వేరే కేంద్రాలకు తరలించాలని కోరుతూ యూసీడీ(అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) అధికారులకు బల్దియా ఇంజినీర్లు లేఖ రాశారు. కొత్త పైవంతెనపై ఈ రెండేళ్లపాటు ఆయా కేంద్రాలను ఇతర ప్రాంతాల్లో నిర్వహించడం లేదా పూర్తిగా తొలగించే మార్గాలపై జీహెచ్‌ఎంసీ ఆలోచిస్తోంది. ఈసీఐఎల్, సైనిక్‌పురిని కంటోన్మెంట్‌తో కలిపే ఆర్. కె. పురం ఆర్వోబీ వరకు కొన్ని సంవత్సరాల నాటిది. పగుళ్లు, స్లాబుల మధ్య ఎక్కువ దూరం పెరగడంతో వాహనాల రాకపోకలకు సమస్యగా మారింది. లాలాపేట, అడిక్‌మెట్ ఆర్వోబీల మాదిరి ఆర్. కె. పురం ఆర్వోబీకి రూ. 4. 6 కోట్లతో మరమ్మతులు నిర్వహిస్తామని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు.

# వేములవాడలో వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛదంగా బంద్

● వేముల వాడ ఆలయం వివాదంపై బంద్ కు పిలుపు
● అందరితో చర్చించండంటూ మంత్రి దిశానిర్దేశం

**వేములవాడ, మే14 ( వెలుతురు):**




రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే శంకుస్థాపన చేసింది. పనులు కూడా ప్రారంభించింది. దాదాపు.. రెండెళ్ల వరకు కూడా భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం ఉండదు. అయితే.. పూజాలు, అభిషేకాలు మాత్రం జరుగుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమంలో రాజన్న ఆలయం డెవ్ లప్ మెంట్ పనుల్ని స్వాగతిస్తునే.. మరోవైపు స్థానిక ప్రజలు, భక్తులు.. రెండెళ్ల పాటు స్వామి వారి దర్శనం కల్పించకుండా ఉండే నిర్ణయంను వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఇది తమ మనోభావాలకు చెందిన అంశమన్నారు. ఈరోజు వేముల వాడ వ్యాప్తంగా వ్యాపారులు, భక్తులు, స్థానికులు బంద్ ను పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో వేముల వాడలో ఎక్కడికక్కడ శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు గట్టి బందో బస్తు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా.. వేముల వాడ వివాదంపై తాజాగా...మంత్రి కొండా సురేఖ రియాక్ట్ అయ్యారు. రాజన్న దేవాలయ కమిషనర్, ఈవో ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయం విస్తీర్ణం పెంపుపై అపోహాలపై చర్చించారు. కేవలం భక్తుల సౌకర్యం కోసమే.. ఆలయం విస్తీర్ణం పెంపును చేపట్టామని దేవాలయ అధికారులు స్పష్టం చేశారు. ఆలయం విస్తీర్ణంపై ప్రజల్లో ఉన్న అపోహల్ని తొలగించి, అన్ని వర్గాల ప్రజలతో చర్చించాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com